జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 05 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 361 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : సిద్ధి యోగము , ఫలితము: ధనప్రాప్తి , దైవ దర్శనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

**ముందంజలో ఉన్న బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి**

కరీంనగర్,మార్చి4(ప్రజాజ్యోతి): కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇప్పటికి వరకు 3 రౌండ్లలో 63వేల ఓట్లను అధికారులు లెక్కించారు. భాజపా అభ్యర్థి

మిగతా1 2లో..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

- మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు
- జీవో జారీచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా

మిగతా 2లో..

# గడువు ముగిసేవరకు ఆగుతారా?

## ప్రభుత్వ వైఖరిపై గర్జించిన సుప్రీంకోర్టు

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ
- నోటీసులు జారీచేసిన సుప్రీం ధర్మాసనం
- విచారణ 25కు వాయిదా



న్యూఢిల్లీ,మార్చి4(ప్రజాజ్యోతి): మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వ వైఖరిపై గర్జించిన సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మార్చ్ 22 వరకూ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తెలంగాణలోని పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టులో జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రతిసారీ రీజనబుల్ టైమ్ కావాలని ప్రభుత్వం కోరుతుండటంతో సుప్రీంకోర్టు మండిపడింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా అని అసహనం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలని ప్రశ్నించింది. ఇంకా ఎంత సమయం కావాలో చెప్పాలని కోరింది. ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెడ్ అనే తీరు మంచిది కాదని జస్టిస్ బీఆర్ గవాయి చెప్పారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం వాదనలు విన్పించారు. ప్రతిసారీ కావాలనే ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ

మిగతా 2లో..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

**మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు జీవో జారీచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220

మిగతా 12లో..

## మామునూరు వద్ద తీవ్ర ఉదిక్తత

**భారీగా తరలివచ్చిన రైతులు.. మహిళలతో కలిసి ఆందోళన భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్**

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): మామునూరు ఎయిర్‌పోర్టు సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేశారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల

మిగతా 12లో..

# రెండురోజులుగా ఢిల్లీలోనే సీఎం, మంత్రులు

రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధుల కేటాయింపులపై విజ్ఞప్తులు

సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని వినతి

ధాన్యం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి



హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ. 1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సిడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం

మిగతా 2లో..

## 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక చర్చ!!
- ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతకై బిల్లుపై చర్చించే అవకాశం
- బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సమాలోచనలు
- రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలికి ఆమోదం!

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించనుందని సమాచారం. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్.. ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లు,

మిగతా 2లో..

# ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు

రాష్ట్రప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,మార్చి4(ప్రజాజ్యోతి): అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ..

మిగతా 2లో..



## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

**పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ**

**వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని**

జామ్‌నగర్,మార్చి4(ప్రజాజ్యోతి): పులిపిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

మిగతా 12లో..

## ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

**సొరంగంలో కన్వేయర్ బెల్ట్ పునరుద్దరణ**

నాగర్ కర్నూల్,మార్చి4(ప్రజాజ్యోతి): నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్

మిగతా 2లో..

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

## కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసిన బోర్డు

- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- సీసీ కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ
- నిముషం నిబంధన ఎత్తివేత. .5 నిముషాల వరకు అనుమతి



హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని

మిగతా 12లో..

## రేవంత్ పతనం మొదలయ్యిందన్న లక్ష్మణ్

## టీచర్ ఎమ్మెల్సీ కొమురయ్యకు బిజెపి అభినందనలు

## ఉపాధ్యాయ సంఘాలకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట సంబరాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో మల్క కొమురయ్యతో పాటు బీజేపీ రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవాలు



## అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు

**స్థలాలు కేటాయించాలంటూ చైర్మన్ లేఖలు**

తిరుమల,మార్చి4(ప్రజాజ్యోతి): దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక

మిగతా 2లో..

# సంపాదకీయం

## విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్‌లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి. ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ముమ్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఎగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించుకోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి. అయతే అది సాధ్యం కాదని ఇప్పటికే తేలింది.

## 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు జరపాలా, బడ్జెట్ సెషన్‌లోనే బిల్లులు ప్రవేశపెట్టాలా అనే విషయంపై కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి హస్తినలో ప్రధానితో సమావేశం, ఏపీతో నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ ఎన్నిక వెనుక ఉన్న కథను చూస్తే, ఇది కేవలం ఒక ఎమ్మెల్సీ పదవి కోసం జరిగే పోటీ కాదనిపిస్తుంది. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన స్నేహం, అరెస్టులు, రివెంజ్ ల సమాహారంగా కనిపిస్తోంది. 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో 'ఓటుకు నోటు' కేసు సంచలనం సృష్టించింది. అప్పుడు రేవంత్ రెడ్డి తెలుగు దేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉండగా, వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడం జరిగిందనే ఆరోపణలతో కేసు నమోదైంది. ఆ ఘటనలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయంగా వెనుకబడ్డారు. అయితే, రాజకీయ సమీకరణాలు మారిన తర్వాత రేవంత్ కాంగ్రెస్‌లో చేరగా, వేం నరేందర్ రెడ్డి కూడా అదే బాటలో నడిచారు. అప్పటి నుంచి వేం నరేందర్ రెడ్డి %-% రేవంత్ రెడ్డికి నీడలా ఉండి ఆయన్ని అనుసరించారు. ఆ తర్వాత మారిన పరిణామాలతో కాంగ్రెస్ లో చేరిన రేవంత్ వేంటే వేం కూడా చేరారు. అప్పటి నుండి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పుడు ముఖ్యమంత్రి ఈ కాలంలో మొత్తం రేవంత్ వేంటే నీడై నడిచారు వేం నరేందర్ రెడ్డి. కనీసం ఎమ్మెల్యే టిక్కెట్ కూడా అడగకుండా ఎన్నికలను దగ్గరుండి రేవంత్ యాక్షన్‌ను ప్లాన్ చేశారు. ఈలోపే ఎన్నికలు వచ్చాయి సీఎంగా రేవంత్ రెడ్డి భాద్యతలు చేపట్టారు. ఇక రేవంత్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేం నరేందర్ రెడ్డి చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే వేం నరేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి సలహాదారుగా నియమించారు. అప్పటి నుండి పార్టీతోపాటు, ప్రభుత్వ కార్యకలాపాలు, సీఎం యాక్టివిటి అంత వేం నరేందర్ రెడ్డి అన్ని తానై చూసుకుంటున్నారు. ఇక ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిపికేషన్ రావడంతో ఇప్పుడు అందరి చూపు వేం వైపు మళ్లింది. అయితే తాజాగా తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేయడానికి కసరత్తు ప్రారంభించింది.

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా
# ప్రభుత్వ విధానాలు

మొదటిపేజీ తరువాయి..

రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు.

అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

# గడువు ముగిసేవరకు ఆగుతారా?



మొదటిపేజీ తరువాయి..

మారారంటూ స్పీకర్‌కు ఫిర్యాదు చేసి ఏడాది గడిచిందని, ఇదే అంశంపై తెలంగాణ హైకోర్టులో కూడా విచారణ జరిగిందని వివరించారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రివర్స్ చేసిందన్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడం అంటే రాజ్యాంగం ఇచ్చి విధుల నిర్వహణలో విఫలమైనట్టేనన్నారు. సరైన సమయం అంటూ స్పీకర్ కాలయాపన చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలం పూర్తయ్యేవరకు ఆగుతారా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మార్చి 22 వరకు సమాధానం ఇవ్వాలంటూ తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విచారణను మార్చి 25కు వాయిదా వేసింది.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవాలు



మొదటిపేజీ తరువాయి..

రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ మాట్లాడుతూ.. మల్క కొమురయ్య గెలుపుతో రేవంత్ సర్కార్ పతనానికి నాంది పడ్డట్లు వ్యాఖ్యానించారు. 317 జీవోపై బీజేపీ అలుపెరగని పోరాటం చేసిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మల్క కొమురయ్య మండలిలో వినిపిస్తారని అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, ఉపాధ్యాయుల ఆవేదన ప్రభుత్వానికి తీవ్ర ఝులక్ ఇస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందనడానికి నిదర్శనమని కే.లక్ష్మణ్ స్పష్టం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, పార్టీపై ఎదురు దాడులు చేయడం తగదని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తన విజయంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తనపై జరిగిన దుష్ప్రచారాలను తిప్పికొట్టిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు. తనను కార్పొరేట్ అభ్యర్థిగా ప్రచారం చేశారని.. కానీ, తాను ఎడ్యుకేషన్ సిస్టమ్ మీద పూర్తి పట్టుదలతో ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. 317 జీవో చాలా దుర్మార్గమైనదని, దానిపై తమ పోరాటం కొనసాగుతుందని మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. విద్యాశాఖలో అనేక సమస్యలు ఉన్నాయని, ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని, దానితో పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు. వీలైనంతవరకు ఉపాధ్యాయులతోనే ఉంటానని మల్క కొమురయ్య తెలిపారు. మల్క కొమరయ్యకు కేంద్ర మంత్రి, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త అయిన మల్క కొమరయ్య విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, తెలంగాణ ప్రజలకు భాజపా విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు, ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఆకాంక్షల కోసమైతే, ఉపాధ్యాయులు భాజపాను గెలిపించారో.. వాటి సాధనకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో లెక్కింపు కేంద్రం వెలుపల భాజపా అభ్యర్థి మల్క కొమరయ్యను అభినందించారు. ఎమ్మెల్సీగా గెలిపించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై కుట్రలు చేసినా భాజపా అభ్యర్థి విజయం సాధించారన్నారు. ఉపాధ్యాయులకు హ్యాట్సాఫ్ అని చెప్పారు. 317 జీవో కోసం భాజపా చేసిన పోరాటం ఫలితంగా ఈ విజయం దక్కిందన్నారు. భాజపా నాయకులు కార్యకర్తలు గెలుపు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్‌రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజులుగా ఢిల్లీలోనే
# సీఎం, మంత్రులు

మొదటిపేజీ తరువాయి..

సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది.

ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం తొలిరోజు కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంగళవారం కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు రానున్నారు.



## 15కిలోల బంగారం తరలింపు.. డిఆర్ఐ అధికారులకు పట్టుబడిన కన్నడ నటి

బెంగళూరు,మార్చి4(ప్రజాజ్యోతి): బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చారనే కారణంతో కన్నడ నటి రాన్యా రావ్ అరెస్టు అయ్యారు. దుబాయ్ నుంచి ఆమె తీసుకొచ్చిన దాదాపు 15 కేజీల బంగారాన్ని బెంగళూరు విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

రాన్యా ఇటీవల తరచూ దుబాయ్ వెళ్లి వస్తుండడంతో ఆమెపై నిఘా పెట్టారు. గత 15 రోజుల్లో 4 సార్లు దుబాయ్ వెళ్లొచ్చిన రాన్యా.. ఎలాంటి అనుమానం రాకుండా.. గోల్డ్ బిస్కెట్లను దుస్తుల్లో దాచి, తీసుకొచ్చేవారని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రణాళిక ప్రకారం తాజాగా ఆమెను అరెస్ట్ చేశారు. కర్ణాటకకు చెందిన ఓ పోలీసు అధికారికి రాన్యా బంధువని సమాచారం. డీఆర్ఐ అధికారులు ప్రశ్నించగా.. తాను డీజీపీ కుమార్తెనని చెప్పి.. ఇంటి వద్ద డ్రాప్ చేసేందుకుగానూ ఆమె పోలీసులకు కాల్ చేసినట్టు తెలిసింది. అసలు పోలీసు అధికారులతో రాన్యాకు సంబంధమేంటి? ఆ స్మగ్లింగ్‌లో వారి ప్రమేయం ఏమైనా ఉందా? అన్న కోణంలో డీఆర్ఐ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. కిచ్చా సుదీప్ హీరోగా నటించిన 'మాణిక్య' చిత్రంతో తెరంగేట్రం చేశారు రాన్యా రావ్. ఆ తర్వాత 'వాఘా', 'పటాకీ' సినిమాల్లో నటించారు.

## కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

మొదటిపేజీ తరువాయి..

అంజిరెడ్డి ఆధిక్యంలో ఉన్నారు. భాజపా అభ్యర్థికి 23,310 ఓట్లు రాగా.. సమీప కాంగ్రెస్ అభ్యర్థికి 18,812 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 15,880 ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుతం అంజిరెడ్డి 4,498 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇంకా దాదాపు 1,33,000 వేల ఓట్లు లెక్కించాల్సి ఉంది. ఏ అభ్యర్థి అయినా విజయం సాధించాలంటే 1,12,000 ఓట్లు రావాల్సి ఉంటుంది. ఇదే ట్రెండ్ కొనసాగితే మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలే అవకాశం లేదు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

మొదటిపేజీ తరువాయి..

సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అ÷-దదె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తు?న్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కృద సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు శుభవార్తగా పరిగణించాలి.

## ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

పనిచేస్తుండటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి. 200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తించలేకపోయారు. దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

## అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు

మొదటిపేజీ తరువాయి..

పాత్ర పోషిస్తోంది. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని లేఖలో పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షలు నేటినుంచి(బుధవారం) ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు హాజరువుతున్న విద్యార్థులు ఆత్మసైర్థ్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఎటువంటి టెన్షన్‌కు లోనుకాకుండా అధికారులు నిర్దేశించిన సమయానికి అర్ధగంట ముందుగానే పరీక్షా హాల్‌కు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా ఉంటూ మీ వంతు కృషి చేయండి అని కేటీఆర్ సూచించారు. మీ కష్టానికి తప్పకుండా అద్భుతమైన ఫలితాలు వస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇంటర్ వార్షిక పరీక్షలకు ఉదయం 8:45 గంటలలోపు వస్తేనే అనుమతిస్తామన్న నిబంధన పెట్టినా.. 9:05 గంటల వరకు వచ్చిన విద్యార్థులను సైతం పరీక్షకు అనుమతించనున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని పేర్కొన్నారు. అయితే ఉదయం 8:45 గంటల వరకు వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామని హాల్‌టికెట్లపై ముద్రించిన మాట వాస్తవమేనని, విద్యార్థులు త్వరగా పరీక్షాకేంద్రాలకు వస్తే టెన్షన్‌కు గురవకుండా పరీక్షరాస్తారన్న ఆలోచనతో అలా ముద్రించామని తెలిపారు.

# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో మహిళలకు రుణ వితరణ


నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్4 (ప్రజాజ్యోతి) : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,



చిట్యాల శాఖ ఆధ్వర్యంలో నాలుగు స్వయం సహాయక సంఘాల మహిళలలకు 60 లక్షల రుణాలను మంజూరు చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. మంగళవారం బ్యాంకు ఆవరణలో లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను బ్యాంకు అధికారులతో కలిసి అందజేశారు. మంజూరైన రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పాండు, సిబ్బంది రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థెరిస్సా హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**బెల్లంపల్లి, మార్చి 04(ప్రజాజ్యోతి)** : మంచిర్యాల జిల్లా: తాండూర్ మండలం రేపల్లెవాడ గల సెండ్ థెరీస్సా హైస్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ జరుపుకోవడం జరిగిందీ ఆని ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోని తెలియజేశాడు ఈ సందర్బంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా విద్యార్థులు సైన్స్‌లో తమ ప్రతిభను ప్రదర్శించడానికి వారి సృజనాత్మక మరియు వినూత్న ప్రాజెక్టులు మరియు ప్రయోగాలతో ముందుకు వచ్చారు. సుదూర మరియు సమీప ప్రాంతాల నుండి చాలా పాఠశాలలు మమ్మల్ని సందర్శించాయి మరియు మా విద్యార్థుల ప్రతిభ మరియు ప్రతిభకు ఆకర్షితులయ్యాయి. చివరగా, మేమంతా సైన్స్ ఎగ్జిబిషన్ ఆనందాన్ని ఆస్వాదించాము మరియు పూర్తి విజ్ఞాన శాస్త్రాన్ని అన్వేషించాము. ఆని అన్నడు, ఇ కార్య క్రమానికి ముఖ్య అతిథితుల గా ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ కాగజ్నగర్ ప్రిన్సిపల్ సిస్టర్ సాఫల్య, వైస్ ప్రిన్సిపాల్ ఫ్లవారి హాజరైనారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతు విద్యార్థులు అందరు కూడా చిన్ననాటి నుండి సైన్సు మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలి నేటి సమాజం పూర్తిగా సైన్స్ మిద నే ఆధారపడి ఉంది ఆని తెలియజేశారు, ఈ కార్యక్రమ లొ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జోష్ సార్, స్టాఫ్ సెక్రటరీ సిస్టర్ సారా, కేజీ ఇంచార్జి సిస్టర్ రేస్సీ, సైన్స్ ఉపాధ్యాలు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లీ దండ్రులు పాల్గోన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్4, (ప్రజాజ్యోతి)** : తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా నుంచి మహిళా అధికారులు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. టీ జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి జి రెడ్డి మాట్లాడుతూ టీజీవో కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6 తేదీ నుండి 8వ తేదీ వరకు హైదరాబాదులోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, దోమలగూడ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా నుండి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ధాత్రిక రమేష్, అసోసియేట్ ప్రేసిడెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా విభాగ బాధ్యులు గోదావరి, డాక్టరు రాణి, కరుణశ్రీ, దేవొల్ల లత, ఉపాధ్యక్షులు శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణు వర్ధన్, ఆఫీసు సెక్రెటరీ క్రాంతి కుమార్, కార్యవర్గ సభ్యులు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**ఈరోజు ఇరిగేషన్ డిపార్ట్మెంట్, జల సౌధ బిల్డింగ్ నందు మహిళా దినోత్సవ కార్యక్రమం గురించి అక్కడి మహిళా సిబ్బందికి వివరించి వాల్ పోస్టర్ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎం బి కృష్ణ యాదవ్, సెక్రెటరీ అబ్దుల్ ఖాదర్, జాయింట్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్, పబ్లిసిటీ సెక్రటరీ శ్రవణ్ కుమార్, ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మహిళా సిబ్బంది కవిత, స్రవంతి, శృతి ,సంధ్య, పూర్ణిమ ,శిఖ, అనిత, శ్రీలత, విజయలక్ష్మి, జ్యోతి, లిఖిత తదితరులు పాల్గొన్నారు.**

# మూఢ నమ్మకాలు,విజ్ఞానానికి అడ్డు కట్ట







**వాంకిడి, మార్చ్ 04 ప్రజా జ్యోతి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మండలం వాంకిడి, మార్చ్ 4: మూఢ నమ్మకాలు మనిషి విజ్ఞానానికి, అభివృద్ధికి అడ్డుగా నిలుస్తాయని అల్ ఇండియా బిక్కు సంఘం ప్రధాన కార్యదర్శి బౌద్ధ గురు భదంతే భంతే ధమ్మ సారధి,బౌద్ధ గురులు రాహుల్ బోధి, వివేక్‌లు అన్నారు. వాంకిడి మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ధ విహార్ లో రెండవ రోజు మంగళ వారం శ్రామేనెర్ శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు.నమ్మకాలు మనిషికి ఉండడం అవసరమే కానీ అవి విజ్ఞానం వైపుకు తీసుకొని వెళ్ళేవిగా ఉండాలని అన్నారు.తతాగత్ భాగ్వాన్ బుద్ధుడు,అంబేద్కర్ విధానమే విజ్ఞానం,సమానత్వం సౌభ్రాతృత్వం,వాటిని ప్రతి మనిషి అర్థం చేసుకొంటే సుఖమయ జీవితం పొందుతారని అన్నారు. జీవహింస చేయకుండా, జంతువుల పట్ల ప్రేమ కలిగి ఉంటే నియమాల జీవనం గడుపుతారని అన్నారు.సమాజానికి హాని కలిగించే ఏ కారకాలను కూడా యువతం అలవర్చుకో కూడదని, భవిష్యత్తు నిర్మించడానికి ప్లాన్ చేయాలని అన్నారు.రాజ్యాంగ పరంగా అందిన స్వేచ్ఛను వాడుకోవాలని కానీ ఇష్టపూర్వకంగా సమాజానికి హాని కలిగించ రాదని అన్నారు. మహా బోధి విహార్ బౌద్ధులకు అప్ప చెప్పాలి. భరతీయబౌద్ధ మహా సభ,బిక్కు సంఘం, బీహార్ రాష్ట్రంలోని గాయ జిల్లాలో బుద్ధ గాయ లో గలాహ బోధి విహార్ని బౌద్ధులకు అప్పచెప్పలని భారతీయ బౌద్ధ మహాసభ,అల్ ఇండియా బిక్కు సంఘం కోరాయి. మంగళ వారం మండల కేంద్రంలో శాంతి ర్యాలీ ద్వారా వెళ్లి మండల ఇన్చార్జి తహసీల్దార్ మాజ్జిత్ కు వినతిపత్రం అంద చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ బౌద్ధుల వారసత్వ సంపదను అక్రమంగా బ్రాహ్మణులు అనుభవిస్తున్నారని వెంటనే బౌద్ధులకు అప్పచెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపా అధ్యక్షులు వినీష్ ఉప్రే, ఎస్ఎస్‌డి జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు హంస రాజ్, కోశాధికారి దుర్గం శ్రీనివాస్, సమాజ అధ్యక్షులు విలాస్, రాజేంద్ర ప్రసాద్, నాయకులు విజయ్, హిరిషన్, లడ్డు, బలవంత్ శ్రీధర్, సురేందర్, సాగర్, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయుకేటీ బాసరలో అట్టహాసంగా మొదలైన ఐదు రోజుల కథక్ నృత్య శిబిరం





**బాసర మార్చి 4 (ప్రజా జ్యోతి)** : బాసర ట్రిబుల్ ఐటీ లో స్పిక్ మేకే హెరిటేజ్ క్లబ్ ఆర్జీయుకేటీ బాసర ఆధ్వర్యంలో ఐదు రోజుల కథక్ నృత్య శిబిరాన్ని మార్చి 4 నుండి మార్చి 8 వరకు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కథక్ నృత్యకారిని శ్రీమతి ఆర్తి శంకర్ మరియు తమ శిష్యురాలు శ్రీమతి రచన ఈ శిబిరంలో నేర్పించనున్నారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి ఆర్జీయుకేటీ బాసర ఉపకులపతి ప్రొ. గోవర్ధన్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న సాంస్కృతిక కళలను ఆర్జీయుకేటీ విద్యార్థులకు అందిస్తున్నందుకు స్పిక్ మేకే ను అభినందించారు. హైదరాబాదు నుంచి బాసరకు వచ్చి ఈ శిబిరాన్ని నిర్వహిస్తుందుకు ఆర్తి శంకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆర్జీయుకేటీ బాసరలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్జీయుకేటీ ఏఓ రణధీర్ గారు ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు మరింత ఉత్సాహం చూపించడం ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ శిబిరంలో నేర్చుకున్న 60 మంది విద్యార్థులు ఆర్జీయుకేటీ అధ్యాపకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 8 నాడు సాక్ ఆడిటోరియంలో మిగిలిన విద్యార్థుల ముందు ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో స్పిక్ మేకే హెరిటేజ్ క్లబ్ ఆర్జీయుకేటీ బాసర కోఆర్డినేటర్ డా. రాకేష్ రెడ్డి, అసోసియేట్ డీన్ డా.విఠల్, పీర్‌ఓ డా.విజయ్, స్పిక్ మేకే హెరిటేజ్ క్లబ్ ఆర్జీయుకేటీ బాసర అధ్యాపకగణం వసంత బాబు, బద్రీనారాయణ, రమాదేవి, శృజన మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.





## వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసామని చెప్పిన

# ఎమ్మెల్యే ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడడం ఏంటి...?

- ఎన్నికలలో 90% అభివృద్ధి చేషామని చెప్పిన ఎమ్మెల్యే అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉంది
- తెరాస ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజం




**కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం జరగడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెరాస నాయకులు, స్థానిక శాసనసభ్యుడు చేస్తున్న విమర్శలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగా తిప్పికొట్టారు. తెరాస ప్రజా ప్రతినిధులు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పట్లోళ్లనాగిరెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఏఐసిసి ప్రోటోకాల్ ప్రతినిధి సూరజ్ తివారి, డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్ మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు గత తెరాస ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎన్నికల ముందు 90 % అభివృద్ధి చేశామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు ఉదయం పార్కులు, స్మశానాలు తిరిగి వాటిని అభివృద్ధి చేయాలని చెప్పడం తమ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని చెప్పడమే అవుతుందన్నారు. ఉదయం గంట పాటు మాత్రమే నియోజకవర్గ పరిధిలోని ప్రజలకి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే తాను చేసిన అభివృద్ధి ఏమి లేకపోవడంతో ఇప్పుడు నిద్రలేచి అది చేయండి ఇది చేయండి అంటూ మీడియా ముందుకు వచ్చి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ల సైతం ముఖ్యమంత్రి పైన రాష్ట్ర ప్రభుత్వం పైన స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అభివృద్ధి ఏదైనా జరిగింది అంటే అది కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో తెరాసకు చెందిన ఓ కార్పొరేటర్ శవాలమీద పేలాలు ఏరుకుతిన్నట్టు బాలానగర్ లో ఓ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి ఇచ్చిన ఏడు లక్షల రూపాయల చెక్కును ఇవ్వకుండా చాన్నాళ్లు సతాయించాడని పోలీసుల జోక్యం చేసుకుంటే కానీ చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వలేదని విమర్శించారు. 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి కేవలం సంవత్సరంలో చేయలేదని శాసనసభ్యుడు విమర్శించడ%ళి% పై కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. నాళాలు, చెరువులు, కుంటలు, స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేసిన టిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. 10 సంవత్సరాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని దోచేసిన తెరాస నాయకులు ఇప్పుడు అభివృద్ధి అని అరవడం విచిత్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధు, హమీద్ భాయ్, నవాబ్, అజాజ్, క్రాంతి, టైగర్ యాదగిరి, నరేందర్, రాజ్ కుమార్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి



**లక్ష్మణ చాంద, మార్చి 4 (ప్రజా జ్యోతి)** : నేటి నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురి కాకుండా పరీక్షలను ప్రశాంతంగా రాయాలని ఎంపీడీవో రాధా రాథోడ్ అన్నారు. మంగళవారం రోజున కేజీబీవీ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు రాసే విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. పరీక్షలు రాసే విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం వంటగదికి వెళ్లి వంటలను పరిశీలించారు. మెనూ ప్రకారం వండాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ అధ్యాపకురాలికి డాక్టరేట్

- అభినందించిన వీసి ప్రొఫెసర్ గోవర్ధన్



**బాసర మార్చి 4 (ప్రజా జ్యోతి)** : బాసర ఆర్జీయూకేటీ ఈసీఈ శాఖలో అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకురాలు డాక్టర్ ఆర్ పద్మశ్రీకి డాక్టరేట్ అవార్డును ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ డాక్టరేట్ అవార్డు పొందిన అధ్యాపకురాలు డాక్టర్. పద్మశ్రీ కి అభినందనలు తెలియజేశారు. ఈ విశ్వవిద్యాలయంలో ఇప్పటికే చాలామంది డాక్టరేట్ అవార్డులు పొంది ఉన్నారని అందులో మరొక అధ్యాపకుడు పీహెచ్డీ అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీంతో పరిశోధన రంగంలోనూ నాణ్యమైన విద్యను అందించడంలోనూ వీరి పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. డాక్టర్. పద్మశ్రీ "సేవల నాణ్యతను మెరుగుపరచడానికి %ఖ।ఖం% డిటెక్టర్ల పనితీరు విశ్లేషణ మరియు 6%స్త్రకచి/ళీళీ% వేవ్ నెట్‌వర్క్‌లలో అప్‌లింక్ డౌన్‌లింక్‌ను డీకప్లింగ్ చేయడం" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈసీఈ విభాగం ప్రొఫెసర్ బి రాజేందర్ నాయక్ గారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. డాక్టర్ పద్మశ్రీ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పలు పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా సహ అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఆర్జీయూకేటీలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభించిన వీసీ





**బాసర మార్చి 4 (ప్రజా జ్యోతి)** : బాసర ఆర్జీయూకేటీలో కాకతీయ మైదానంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ క్రీడా పోటీలను వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ జెండా ఊపి ప్రారంభించారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ డే లో భాగంగా 30 అథ్లెటిక్స్ క్రీడా పోటీలను పియుసి విద్యార్థులతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు శారీరక శ్రమ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, క్రీడా పోటీల్లో రాణించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో వివిధ శాఖల విద్యార్థులు పాల్గొంటారు. పోటీలలో 100 మీ, 200 మీ, 400 మీ, 800 మీ, 1500 మీ,5 కి.మీ, 10కి.మీ లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, రిలే రేసులు తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏవో రణధీర్ సాగి, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, పిడిలు రవి కిరణ్, శ్యాంబాబు, పీఈటీలు రఘువీర్, వసంత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ4, (ప్రజాజ్యోతి)**: జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్ లో పూర్తి స్థాయిలో భద్రత కల్పించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్4 (ప్రజాజ్యోతి)** : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేకంగా అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమాన్ని మెరుగ్గా అమలుపరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ వైద్య పరీక్షల నిర్వహణ కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని వైద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన విద్యార్థులందరికీ హెల్త్ కార్డులను అందించాలని, అనారోగ్య సమస్యలను గుర్తించినట్లయితే వారికి ప్రత్యేక పోషక ఆహారం, మందులను అందించాలన్నారు. విద్యార్థుల పోషకులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల వివరాలను తెలియజేయాలన్నారు. ఇప్పటికే పలువురు విద్యార్థులలో అనారోగ్య సమస్యలను గుర్తించి వారి అనారోగ్య సమస్యలను అధిగమించడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక చర్యల ద్వారా ఇప్పటికే పలువురు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు మెరుగుపడ్డాయి, దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పరీక్షల పట్ల భయాన్ని తొలగించేలా, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేలా మానసిక వైద్య నిపుణులతో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత పెంపొందించేలా క్షేత్రస్థాయిలో బ్యాంకులకు తీసుకువెళ్లి బ్యాంకు లావాదేవీలు, వివిధ రకాల రుణాలు, బ్యాంకింగ్ ఫారములు, సైబర్ అక్షరాస్యత పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పలు పాఠశాలల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలు పూర్తయ్యాయని తెలిపారు. విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలకు వీలుగా వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పాఠశాలల్లో నమూనా పార్లమెంట్ నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ నెలలో విద్యార్థులందరికీ వివిధ అంశాలపై పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలశక్తి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో వివిధ అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరిచినందుకు సంబంధిత అధికారులను సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బోరు బావుల్లో సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మత్తులు చేయించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫిర్యాదులు, సూచనల పెట్టెలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ యూజీ-2025 ప్రవేశ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మార్చి04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజీ -2025 నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలోని ఎస్.ఆర్. విద్యానికేతన్ (గద్వాల్), సరస్వతి స్కూల్ (ఎర్రవల్లి) పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గదుల వసతులు, సీటింగ్ ఏర్పాట్లు,సీసీటీవీ నిఘా, వెంటిలేషన్, తదితర అంశాలను పరిశీలించి, పాఠశాల యాజమాన్యానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీట్ యూజీ-2025 (మే 4, 2025) నిర్వహణకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తగినంత సీటింగ్ సామర్థ్యం ఉండేలా చూడాలని, అలాగే సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.ప్రశ్నపత్రాల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు,పరిశుభ్రత,టాయిలెట్ వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని,పరీక్షా కేంద్రాల వద్ద శుభ్రత,ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్ గని, కోఆర్డినేటర్ వెంకటేష్,ప్రిన్సిపాల్స్ రాములు, నందిని, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.





## ఎర్రటి ఎండలో నిలబడిన ప్రయాణికులు

- బస్టాండు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- హైదరాబాద్ వెళ్లాలన్నా కర్నూల్ వెళ్లాలన్న ఎర్రవల్లి చౌరస్తా మెయిన్ సెంటర్
- ఇంత రద్దీగా ఉండే సెంటర్లో బస్టాండు లేకపోవడం చాలా విడ్డూరంగా ఉంది
- అధికారులైనవారు బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 04:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తాలో బస్టాండ్ లేక ఎండలో బస్సు కొరకు ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. ఇక్కడ ప్రజలు నిలవడానికి ఒక షెడ్డు లేదా బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని అలాగే ప్రయాణం చేసే వాళ్లకు మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ప్రయాణం చేసే స్త్రీలకు చాలా ఇబ్బందిగా ఉన్నది కావున దయచేసి ప్రజా ప్రతినిధులు అధికారులు దీనిపై దృష్టి పెట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.



## మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను పరిశీలించిన కలెక్టర్





**నారాయపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి:03** నారాయణ పేట జిల్లాలోని కొత్త మండలాలైన కొత్తపల్లి,గుండుమాల్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ స్థలాలను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ.8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కాంప్లెక్స్ నిర్మించేందుకు అధికారులు మార్కింగ్ వేయగా జిల్లా కలెక్టర్ ఆ స్థలాన్ని, కాంప్లెక్స్ భవన నమూనా చిత్రాన్ని పరిశీలించారు. కాంప్లెక్స్ కు రోడ్డు నుంచి రహదారి సౌకర్యం ఎలా ఏర్పాటు చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.తర్వాత గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే గుండుమాల్ మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు.ఆ స్థలంలో ఉన్న బండ రాలను తొలగించిన తర్వాత భవన నిర్మాణానికి మార్కింగ్ వేస్తామని అధికారులు



కలెక్టర్ కు తెలిపారు.మిగతా స్థలంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ గుండుమాల్ - లింగాల్ చేడ్ బీటీ రోడ్డు పనులను పరిశీలించి మిగతా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పీ ఆర్ ఈ ఈ హీర్యా నాయక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, గుండుమాల్ తహాసీల్దార్లు జయ ప్రకాష్, భాస్కర స్వామి, ఆయా మండలాల ఎంపీడీవో లు సంబ%శీ%ధిత అధికారులు పాల్గొన్నారు. .

అక్రమంగా లారీలలో

## సరిహద్దులు దాటుతున్న ధాన్యం

- విజిలెన్స్ అధికారుల దాడులలో పట్టుబడిన అక్రమంగా ధాన్యం తరలిస్తున్న ఆరు లారీలు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 04 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని తెలంగాణ,కర్ణాటక రాష్ట్రల సరిహద్దు ప్రాంతంలోని కృష్ణ చెక్ పోస్ట్ వద్ద విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుండి కర్ణాటకకు అక్రమంగా ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఆరు లారీలలో వరి ధాన్యం తరలిస్తున్న లారీలను పట్టుకొని క్రిష్ణా పోలీస్ స్టేషన్ కు తరలించారు. విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు క్రిష్ణా చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన ఆరు లారీలను తనిఖీ చేసి లారీ డ్రైవర్లను ప్రశ్నించగా ధాన్యం తరలింపునకు ధాన్యం బస్తాలకు సంబంధించిన వే బిల్లులతో పాటు యజమానుల వివరాలు తెలిపే సమయంలో ఇలాంటి పొంతనలేని సమాధానం తెలపడంతో అధికారులు ఆరు లారీలను కృష్ణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. గత కొన్నాళ్ల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల మిల్లర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని అక్రమార్కులు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు బూటకపు పత్రాలను చూయించి అదే ఆసరాగా చేసుకుని ఇదే క్రమంలో కృష్ణ చెక్ పోస్ట్ సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలియడంతో ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ వెంకటేష్,నారాయణపేట జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి గురు రాజారావు, సీఐ పండరి,ఎస్ ఐ లు ప్రభాకర్, వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో కృష్ణా చెక్ పోస్ట్ వద్ద పగడ్బందీగా నిఘా ఏర్పాటు చేసి సోమవారం రాత్రి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక కు ఆరు లారీలలో దాదాపు 3,560 బస్తాల వరి ధాన్యం తరలిస్తున్న లారీలను పట్టుకొని విచారించగా సరైన పత్రాలు లేకపోవడంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ధాన్యాన్ని తరలిస్తున్న లారీలను కృష్ణ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అయితే అక్రమంగా కర్ణాటక కు దాన్యం తరలిస్తున్న లారీలపై కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఓఎస్టీ డీఎస్పీ వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి04:**నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లె లో వెలసిన శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.వచ్చే నెల (ఏప్రిల్) 11 నుంచి 14 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించాలని, అలాగే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయని,కొత్తగా ఎన్ని మరుగుదొడ్లను నిర్మిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రాంగణంలో పాత మరుగుదొడ్లు 40 ఉన్నాయని, కొత్తగా గతేడాది మరో 40 మరుగుదొడ్లను నిర్మించినట్లు మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు తెలిపారు. అయితే పాత, కొత్త మరుగుదొడ్లు అన్నింటికి నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 11న ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని జాతర విధులలో పాల్గొనే అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జాతరలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఐడెంటి కార్డులు ఇవ్వాలని డి పి ఓ కృష్ణను ఆదేశించారు. మరుగు దొడ్ల నిర్మాణంతోపాటు 10 డ్రెస్ చెంజి%శీ%గ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు ఎంతమంది కార్మికులు ఉన్నారని అధికారులను అడగగా, మొత్తం 210 మంది పారిశుద్ధ కార్మికులు ఆలయంలో, జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తారని డిపిఓ కలెక్టర్ కు తెలిపారు. ఆలయం అవరణ నుంచి జరిగే రథోత్సవంలో ఎలాంటి అపశృతి జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రథం వెళ్లేదారిలో విద్యుత్ తీగలు లేకుండా చూసుకోవాలన్నారు.ఆలయంతో పాటు జాతర ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణలను చేయాలన్నారు. విద్యుత్ శాఖ పరంగా 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంతో పాటు జాతర ప్రాంగణంలో నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లి, దుర్గంధం లేనట్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇక భారీ కేడ్స్ విషయంలో పోలీసుల సమన్వయం చేసుకోవాలన్నారు.జాతర ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో సమన్వయం చేసుకొని పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతరలో భక్తులకు పంపిణీ చేసేందుకు అవసరమైనన్ని ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని,మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారికి సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జాతరలో రెండు మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని డీ ఆర్ డి ఓ మొగులప్ప కు సూచించారు.దేవాదాయ శాఖ నుంచి 30 మంది సిబ్బందిని డిప్యూ ట్ చేసుకోవాలని ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు సూచించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణకు కలెక్టరేట్ నుంచి స్పెషల్ అధికారిని నియమిస్తామని, అలాగే దేవదాయ శాఖ నుంచి ఆర్ జే సీ, ఏ సి లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ కోరారు. పారిశుద్ధ్యం, తాగునీరు, టాయిలెట్, విద్యుత్, బందోబస్తు, ట్రాఫిక్ ఇలా ప్రతిదీ పాయింట్ టూ పాయింట్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ నుంచి ఫండ్స్ వచ్చేలా చూడాలని సంబంధిత అధికారికి ఆమె సూచించారు. జాతరలో రేట్ చార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు 8 నుంచి 10 లక్షల మంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖ అధికారుల సమన్వయంతో అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో శాంతిభద్రతలు పరంగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.శాఖల వారీగా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అయితే సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవాలలో పోలీసు బందోబస్తు సరిగ్గా ఉండదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నారాయణపేట కోస్గి డిపోలతోపాటు మహబూబ్ నగర్, తాండూర్ డిపోల నుంచి కూడా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జరిగే బావోజి బ్రహ్మోత్సవాలు దేశంలోనే ఇంత ఘనంగా ఎక్కడా జరగవని, ఈ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా గుర్తించేలా ప్రభుత్వానికి నివేదించాలని దేవాలయ కమిటీ సభ్యుడు కలెక్టర్ ను కోరారు. 2008లో 1.47 లక్షల ఆలయ నిధులు నారాయణపేట ఆర్డిఓ కార్యాలయంలో భూసేకరణ కోసం చెల్లించడం జరిగిందని, కానీ ఇంతవరకు రథోత్సవం జరిగే ప్రాంతంలో భూసేకరణ జరగలేదని ఇప్పుడైనా భూసేకరణ పై దృష్టి సారించాలని ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు.దేవాదాయ శాఖ నుంచి ఆలయానికి రెగ్యులర్ ఈవోతో పాటు క్యాడర్ స్ట్రెంత్ కావాలని కోరారు. కాగా సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ , కడ ప్రత్యేక అధికారి శ్రీ గురులోక్ మాసంద్ ప్రభు ను,కాళికా దేవిని ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచంద్రనాయక్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, జిల్లా వైద్యానికి శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మిషన్ భగీరథ డి ఈ రంగారావు, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ, ఎక్సైజ్, దేవాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక, ఇరిగేషన్, ఆర్టీసి, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు కొత్త పల్లి తహసిల్దార్, మద్దూరు ఎస్. ఐ,ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన డాక్టర్ ప్రేమ్ కుమార్

- ప్రతి విద్యార్థి ఎలాంటి టెన్షన్‌కి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
- ప్రతి విద్యార్థి కూడా సమయానికి పరీక్ష సెంటర్లకు వెళ్లాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 04:** జోగులాంబ గద్వాల జిల్లా లో ఉన్న ప్రతి విద్యార్థులు మార్చి 5 నుండి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్ మొదటిసంవత్సరం,రెండవ సంవత్సరం పరీక్షలను రాసే ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసంతో రాసి మంచి మార్కులు సాధించాలని ఎటువంటి భయం లేకుండా ఎక్కువగా టెన్షన్ గురి కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ విద్యార్థులకు తెలిపారు.ప్రతి సబ్జెక్టు నిశితంగా పరిలించి చదివి,గుర్తుంచుకొని పరీక్ష లో మెరుగైన ఫలితాలు పొందాలని ఆశించారు కఠినమైన సబ్జెక్ట్స్ నోట్స్ ప్రిపేర్ చేసుకొని,ప్రాక్టీస్ చేయడం వల్ల బాగా గుర్తుంటుందని ఆయన తెలిపారు.అలాగే ఏదైనా సబ్జెక్ట్స్ మంచి ఫలితం రానప్పుడు నిరాశ, నిస్పృహలుకు లోనూ కాకుండా ఇంతటి వరకే మీ లైఫ్ అయిపోదు మళ్ళీ ప్రయత్నించాలని ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువులకి వెళ్ళాలని ఒక ప్రకటనలో డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రతి విద్యార్థులకు తెలిపారు.



## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి04:**ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో కమిషనర్ భోగీస్వర్ అధ్యక్షతన ఎల్ ఆర్ ఎస్ ఫీజు లో 25% రాయితీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సు కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు.2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమిషనర్ , టీపీఓ సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె



సూచించారు. కాగా సదస్సులో పలువురు రియల్ వ్యాపారులు తమ తమ సందేహాలను ప్రస్తావించారు.వారి సందేహాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ నివృత్తి చేశారు.ఈ సదస్సుకు టౌన్ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఎల్ టీ పీలు, డాక్యుమెంట్ రైటర్లు, ప్లాటు యజమానులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలో ని ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ ను, కాల్ సెంటర్ ను పరిశీలించారు.





## హసన్ పర్తిలో ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



**హసన్ పర్తి, మార్చ్-04(ప్రజాజ్యోతి):**బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా హసన్ పర్తి డివిజన్ లో బస్టాండ్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తమ అభిమాన నాయకుడికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి.మరియు మహేందర్ రెడ్డి. తిరుపతి,డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గం మరియు మండల అభివృద్ధి పథకంలో ముందుకుపోతూ నిరంతరాయంగా కృషి చేస్తున్నారంటూ ఇలాగే ఆయురారోగ్యాలతో ముందు ముందు రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు,మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మహిళా అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఎస్సీ బీసీ మైనారిటీ, ప్రతినిధులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లైన్ మ్యాన్ దివస్



**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):** విద్యుత్ పంపిణీకి వెన్నెముకగా నిలిచే లైన్‌మెన్ మరియు గ్రౌండ్ మెయింటెనెన్స్ సిబ్బంది యొక్క అవిశ్రాంత అంకితభావం మరియు సేవలు గొప్పవని డి ఈ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం శంభునిపేట సబ్ డివిజన్ ఆఫీసులో లైన్ మ్యాన్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డిఈ మల్లికార్జున్, ఏడిఈ చంద్రమౌళి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని శంభునిపేట, కరీమాబాద్ మరియు మామునూర్ సెక్షన్ల విద్యుత్ సిబ్బందికి విద్యుత్ భద్రత నియమాలపై, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించుట గురించి వివరించారు. వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. రాబోయే వేసవి కాలంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేసవికి ముందే లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్లు అన్ని నిర్వహణ చేసుకొని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. అనంతరం సిబ్బందికి విద్యుత్ భద్రతా పరికరాలు అందజేశారు. మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు రవి, సంపత్, సురేందర్ మరియు సబ్ డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలలో పరుశురాములు జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):** అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు, సామాజిక వేత్త మండల పరశురాములు జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలోని ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అంధ విద్యాలయం మరియు అబ్జర్వేషన్ హోంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా మాజీ చైల్డ్ లైన్ నోడల్ కోఆర్డినేటర్ ఎం.డి. ఇక్బాల్ పాషా హాజరై మాట్లాడుతూ మండల పరశురాములు అంకితభావం కలిగిన సామాజిక సేవకులు అని ప్రశంసించారు. అనాథ పిల్లలకు ఆయన అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాలను అంధ పిల్లల మధ్య జరుపుకోవడం ద్వారా వారిలో కుటుంబ వాతావరణాన్ని కలిగించడంతో పాటు, వారి ఆనందాన్ని పంచుకోవచ్చు అని సూచించారు. వరంగల్ జిల్లా శ్రేణులు అంధ పిల్లల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమావతి, మానస తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 04 ( ప్రజాజ్యోతి ) :**స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘనపూర్ నందు మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మిసరగండ్ల సంపత్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో నిబద్ధతతో కూడుకున్నదో నేడు విద్యార్థులకు అర్థమైందని సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవాన్ని నేడు విద్యార్థులు అర్థం చేసుకున్నారని భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉన్నత హోదాలలో ఉండడానికి కృషి చేయాలని పట్టుదలతో చదివి చదువుకున్న పాఠశాలకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలోని దాదాపు 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మరణమే శరణ్యం అంటున్న రైతన్నలు

* పేరుకే రైతులే రాజు
* అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు.
* దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు వెంటనే నీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..
* బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్..





**ఎల్కతుర్తి మార్చి 4 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో పేరుకే రైతులే రాజు సమయానికి నీరు అందక అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు పొట్ట దశలో ఉన్న పంటలు చేతికి అందుతాయో లేదో అన్న సంకోచములో అన్నదాతలు ఇంకొక నెల తర్వాత పంట చేతికి వస్తుందని రైతుల ఆవేదన. నీరు రాక మరణమే శరణ్యం అంటున్న అన్నదాతలు. భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో యాసంగి పంటతో అయిన చేసిన అప్పులు మరియు ఇప్పుడు పెట్టుబడులకు తెచ్చిన అప్పులను తీర్చి వారి యొక్క కుటుంబాలను కాపాడుకోవాలని ఆశతో ఉన్న రైతులకు అన్యాయం జరుగుతుంది వేసిన పంట పొట్ట దశ నుండి ఇంకొక నెలలోపు చేతికి అందుతుంది అనుకునే క్రమంలో నీరు రాక పొట్ట దశలో ఉన్న పైరు ఎండిపోవడం చూసి మరణమే శరణ్యం అంటున్న అన్నదాతలు నీరు అందక ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్నలకు వెంటనే నీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లేని యెడల వారి రైతే రాజుగా పిలిచే రైతన్నలకు చేయూత మరియు వారి హక్కుల కోసం బిజెపి ప్రభుత్వం పోరాడుతుందని తెలియజేస్తున్నాం. ఎద్దు ఏడిసిన ఏవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడుటట్టు చరిత్రలో లేదు అని గుర్తుపెట్టుకోండి. చివరగా రైతుల పార్టీ భారతీయ జనతా పార్టీ వారికి తక్షణమే దిగువ నీటిని పొలాలకు వదలాలని లేని యెడల రైతుల పక్షాన మండలంలో మేము మా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలం రైతులను ఏకం చేసి ధర్నాలు రాస్తా రోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కంచర్ల శంకరయ్య, జనగాని కృష్ణయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, కోడెం రమేష్, చేదురాల వెంకటేష్, అల్లి కుమార్, చదరం రాకేష్, ఠాకూర్ శాంసింగ్, ఎడ్ల రగోతం రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి, బొక్కల పాటి కుమార్, సాతూరి సురేందర్, ఫోలు బిక్షపతి, మన్నుర్తి తిరుపతి, రైతులు భాష బోయిన బిక్షపతి, చిలువేరి రవి, మద్దె బోయిన రవి, కుక్కల ఐలయ్య, కొక్కు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన



**హసన్ పర్తి, మార్చ్-04(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో మంగళవారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ & కరస్పాండెంట్ శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి గారు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను, నూతన ఆవిష్కరణలుగా మలచాలని, భవిష్యత్తులో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, దేశానికి మంచి పేరు తేవాలని ఆశిస్తూ, ఆశీర్వదించారు.నిత్యజీవితంలో ఎదురయ్యే పరిస్థితులను విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని, వాటిని నియంత్రించడానికి పరిష్కార మార్గాలను చూపే విధంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో అందుబాటులో ఉన్న పరికరాలను ఉపయోగించి 100కు పైగా కొత్త వస్తు కళాఖండాలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో రోబో,గడ్డిని కోసే పరికరం, మూత్రపిండాలు పనిచేసే విధానం, వాటర్ ఓవర్ లో అలారం, శ్వాస వ్యవస్థ పరమాణు నిర్మాణం, మినీ చిల్లి కట్టర్, హైడ్రాలిక్ బ్రేక్, ఎయిర్ కూలర్, ఇరిగేషన్, అగ్నిపర్వతం, వాటర్ స్మోకింగ్, రోడ్డు పాన్ హౌస్ మొదలైనవి విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినట్లు శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీమతి సిహెచ్ హారిక-భగవాన్ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, గణిత మరియు సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి,రాజ్ కుమార్, రూపా దేవి, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్చి రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

* తుమ్మల వెంకటరెడ్డి రైతు సంఘం రాష్ట్ర నాయకులు



**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఈ నెల ఆరో తేదీన వెంకటాపురం మండల కేంద్రంలో జరిగే మిర్చి రైతుల జిల్లా స్థాయి సదస్సును రైతాంగం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన అనేక గ్రామాలు పర్యటించి మిర్చి క్షేత్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో 25 వేల ఎకరాలకు పైగా రైతులు మిర్చి పంటలను సాగు చేస్తున్నారని,గత రెండు సంవత్సరాలుగా కనీస గిట్టుబాటుధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి తోడు ప్రకృతిలో వచ్చే మార్పులు వైరస్ నల్లి తెగులుసోకి దిగుబడి రాకపోవడంతో మిర్చిపంట అన్నదాతలను కుంగదిస్తుందని అన్నారు.ఎకరానికి 20 క్వింటాలు పండించిన రైతులను వేళ్లపై లెక్కపెట్టొచ్చని తెలిపారు.మిర్చి సాగుకు ఎకరానికి రూ.రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు పెట్టుబడులు అవుతున్నాయని,రైతులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.ఎకరానికి క్వింటాకు 25వేల రూపాయలు ప్రభుత్వమే చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోట నాగేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహ చారి,రైతు సంఘం నాయకులు జిమిడి బాబురావు, రాములు,ప్రవీణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పింగిలి శ్రీ పాల్ రెడ్డి విజయంతో స్వీట్ల పంపిణీ

**మహాముత్తారం,మార్చి 4.** ప్రజాజ్యోతి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగిలి శ్రీపాల్ రెడ్డివిజయం సాధించడం పట్ల ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పిఆర్టియు మండల కమిటీ పక్షాన స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడీ సతీష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీ ఆర్ టి యు ముందంజలో ఉంటుందని అందుకే ఉపాధ్యాయ లోకం అధిక మెజార్టీతో శ్రీపాల్ రెడ్డి ను శాసనమండలికి పంపించడం జరిగిందన్నారు.త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డికి స్వీట్ తినిపించి సహకరించిన ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి కొంకల గీతారెడ్డి హనుమంతు ఉపాధ్యాయులు పాల్గొన్నారు మహా ముత్తారము కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కూడా స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో రామ్ సింగ్ జయ మధుకర్ రావు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వీడ్కోలు




**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తల్లిదండ్రులు పెట్టుకున్న కళలను సహకారం చేసుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి జీవీవి సత్యనారాయణ సూచించారు.స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో నిర్వహించనున్న పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు తొలి మెట్టు లాంటిదని,పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు.

**1988-89 విద్యార్థుల ప్రోత్సాహకాలు**

స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో1988-89 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహాలను అందజేశారు. హైదరాబాద్ సిటీ కాలేజీలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటాపురం మండలం బెస్త గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ దుర్గం చిన్నికృష్ణ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ జిపిఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు ద్వితీయ,తృతీయ జిపిఎస్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.20వేలు పోలోజు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు.ఉత్తమ జిపిఎస్ సాధించిన విద్యార్థినికి గణపతి రాజు శ్రీదేవి తన తల్లి జానకమ్మ జ్ఞాపకార్థం రూ.5వేలు అమ్మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఉపాధ్యాయులు కృష్ణ బాబు తెలుగు మీడియంలో అత్యుత్తమ జిపిఎస్ సాధించి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5వేలు అందజేశారు.కృష్ణ బాబు మాట్లాడుతూ..వచ్చే ఏడాది నుంచి అత్యధిక మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచిన విద్యార్థినికి అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు శ్రీనివాస్,జయరాములు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ తత్వాన్ని నింపేందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు గత మూడేళ్లుగా ప్రోత్సాహకాలను అందించడం అభినందనీయమన్నారు.అనంతరం ఉపాధ్యాయులు పీర్ల కృష్ణ బాబు,గణపతిరాజు శ్రీదేవి,పోలోజు రాజేంద్రప్రసాద్ లను సన్మానించారు.

## సుమ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ



**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం సుమా ప్రవేట్ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి ఎంఈఓ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ..మండల కేంద్రంలో ఉన్న సుమ ప్రైవేట్ పాఠశాలలో ఫ్యాన్లు,బాత్ రూమ్ లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అర్హులైన ఉపాధ్యాయులు లేరని తెలిపారు.రేకుల షెడ్డులో విద్యా బోధన చేస్తున్నారని,విద్యార్థులు వర్షానికి తడవడం,ఎండకు ఎండడంతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.ఎస్ఎఫ్ఐ నాయకులు అనేకసార్లు సమస్యను తెలియజేసినా పాఠశాల నిర్వాహకుల పట్టించుకోవడం లేదని అన్నారు.ఆ పాఠశాలలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బంటు చరణ్,కమిటీ సభ్యులు కోగిల చరణ్,కార్తీక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

* రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు వెంటనే రాజీనామా చేయాలి
* ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేస్తాం
* సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య






**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా జీ నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధుల కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. మిర్చి పంటకు కింటాకు 25 వేల రూపాయలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు 12 వేల రూపాయలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా కొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కోరబోయిన కుమారస్వామి, ఆరూరి కుమార్, నమిండ్ల స్వామి హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, బషీర్, దుర్గయ్య, యారా ప్రశాంత్, మండలం ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపక్కన బావి మరోవైపు గొయ్యి "ఏమరుపాటైతే ప్రాణాలు హరీ"

### ప్రమాదకరంగా రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్

భువన్ పోచంపల్లి, మార్చి 04 (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని నారాయణగిరి గ్రామ చివరన రోడ్డుపక్కన బావి మరోవైపు గొయ్యి చాలా ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు ఏమరుపాటైతే ప్రాణాలు హరీ అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు.



మంగళవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డును సందర్శించి ఆయన మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న ఆ రోడ్డు మరమ్మత్తులు చేసే విషయంలో గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు అలాగే సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు మరమ్మత్తలు గాలికి వదిలేసరని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు మరమ్మత్తులను త్వరగా చేపట్టకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి నాయకులు సామ సత్తిరెడ్డి అనిల్ రెడ్డి ఎలగందుల రాజయ్య దుబ్బాక రాజు దుబ్బాక మైసయ్య వంగూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### -ప్రధానోపాధ్యాయులు టికె రాజారెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 04 (ప్రజాజ్యోతి)
విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు టి.కె రాజారెడ్డి ఆకాంక్షించారు. భూదాన్ పోచంపల్లి



మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా వివిధ ఆఫీసర్లుగా విద్యార్థులు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమలో ప్రధానోపాధ్యాయులు టి.కె రాజారెడ్డి ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా మాకోలు శ్రీనివాస్ నియామకం

భూదాన్ పోచంపల్లి, మార్చి 04 (ప్రజాజ్యోతి)



అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దంతూరు గ్రామానికి చెందిన మాకోలు శ్రీనివాస్ యాదవ్ ను జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకు అతీతంగా 18 శాతం ఉన్న యాదవులకు ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించాలని కోరుతూ దానికి యాదవులు అందరు సంఘటితం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండు జంగయ్య యాదవ్, ముత్యాల వెంకటేష్ యాదవ్, ఉడుతల శంకర్ యాదవ్, శ్రీరామ్ సాయి యాదవ్, బట్టు శ్రీనివాస్ యాదవ్, ముద్దం మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నడిగూడెం ,మార్చి 4 ,ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థిని లకు ఆర్యవైశ్య మహాసభ నడిగూడెం మండల అధ్యక్షుడు నూనె నాగన్న పరీక్షా





సామాగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, రిటైర్డ్ ఎంఈఓ ఓరుగంటి రవి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు దివ్వెల శ్రీనివాస్, వల్లాపురం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అర్వపల్లి హనుమంతారావు, మొరిశెట్టి వెంకట రమణా రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### విధి నిర్వహణలో కోదాడకు వచ్చిన జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి సన్మానించిన లారీ అసోసియేషన్ నాయకులు

కోదాడ టౌన్, మార్చి 4 ( ప్రజా జ్యోతి):
కోదాడ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గా సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్లిన శ్రీనివాసరెడ్డి కామారెడ్డి జిల్లా రవాణా



శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా విధి నిర్వహణలో భాగంగా మంగళవారం కోదాడకు వచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తునాం కృష్ణ లు జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, కోదాడ ఎం.వి.ఐ జిలానిలకు స్వాగతం పలికి శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. అనంతరం లారీ యజమానులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు లారీ డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు లారీ యజమానులు రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, చంద్రమౌళి, బాబా, గన్నా లింగయ్య, దొంగరి సుధాకర్, కొల్లు ప్రసాద్,రఫీ, చంద్రశేఖర్ రెడ్డి, దొంగరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి

### యువతను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తాం

### సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### ఈ నెల 9న నాంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నాంపల్లి,మార్చి,04(ప్రజా జ్యోతి):
యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఒక వైపు రాజకీయాలు, మరో వైపు సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో తన మాతృమూర్తి



కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మూడు విడతలు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 453 మంది కి ఉచిత కంటి ఆపరేషన్ లు చేయించారు. ఈనెల 9న ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం గురించి నాంపల్లి మండల నాయకులతో హైదరాబాదులో తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక నాయకులను, యువతను భాగస్వామ్యం చేసేలా రాజకీయాలలో ఉండే ప్రతిఒక్కరు సామాజిక సేవ అలవరుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలనీ అన్నారు..తద్వారా రాబోయే తరాన్ని సామాజిక బాధ్యత గల మనుషులుగా తయారుచేయవచ్చని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేయాలనే ఆసక్తి ఉన్న యువకులతో టీంలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు... యువకులను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం వల్ల వారిలో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని, ఇది సమాజానికి చాలా మేలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ ముందస్తు అరెస్ట్ లు అక్రమం, అప్రజాస్వామికం :తుమ్మల వీరారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 4(ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి







వెళ్లకుండా ముందస్తుగా అంగన్వాడీ టీచర్స్ ను యూనియన్ నాయకులను అరెస్టు చేయటం అక్రమం, అప్రజాస్వామికమని అన్నారు టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి. నియోజకవర్గం లోని వివిధ పోలీస్ స్టేషన్లలో మంగళవారం ఉదయం ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ (సిఐటీయు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంద పార్వతిలను అరెస్టు చేసి మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ కు గత 10 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని, దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని, మినీ అంగన్వాడీ టీచర్స్ పదోన్నతులు కల్పించాలని, గతంలో సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆయా డిమాండ్లతో చలో హైదరాబాద్ నిర్మిస్తున్నారని తెలిపారు. న్యాయమైన కోర్కెలతో ఆందోళన చేపట్టగా అప్రజాస్వామికంగా అరెస్టు చేసినట్టు ఆరోపించారు. అరెస్టులతో తమ ఆందోళనలను అడ్డుకోలేరని వారన్నారు. మండల యూనియన్ నాయకులు ప్రమీలను టూ టౌన్ పోలీసు స్టేషన్లో, వేములపల్లి పోలీస్ స్టేషన్లో నలుగురిని, వాడపల్లి పోలీస్ స్టేషన్లో 9మందిని, మాడ్గులపల్లి స్టేషన్లో ముగ్గురిని అరెస్టు చేసి ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తు పై విడుదల చేశారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### పాఠశాల డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు ఎల్. బ్రహ్మాచారి

తిరుమలగిరి (సాగర్), మార్చి 04, (ప్రజాజ్యోతి):
ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గ్రేట్ వే పాఠశాల డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు ఎల్. బ్రహ్మాచారి అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని స్థానిక గ్రేట్ వే పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక్కరోజు పాఠాలను బోధించారు. విద్యార్థులు అనేక రకాల పాత్రలను పోషించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండి విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో విద్యార్థులు కొన్నిచోట్ల చెడు వ్యసనాలకు బానిసలై, చదువుకు దూరమవుతున్నారని వాటిని దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ముఖ్యమంత్రిగా. జె. సిద్ధార్థ, విద్యాశాఖ మంత్రిగా అనుముల దీప శ్రీ , ఎమ్మెల్యేగా జె. ఆంజనేయులు, పార్లమెంట్ సభ్యులుగా ఎస్. జయరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ గా ఆర్. బాలాజీ, జిల్లా కలెక్టర్ గా కె. తులసి, జిల్లా ఎస్పీగా ఎస్. శ్రీను, పాఠశాల కరస్పాండెంట్ గా మెండే గాయత్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వి. అశోక్ లు వ్యవహరించారు. అత్యుత్తమంగా బోధన చేసిన మొట్టమొదటి ఐదుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు




వంగూరి శ్రీనివాస్, వెంకటరెడ్డి, షేక్ బషీర్, బూరం లింగస్వామి , రాజశేఖర్, సరిత, ఎస్. శోభ, సిహెచ్. మంజుల, మోక్షారాణి, వహీదా బేగం, భాను సుల్తానా, రాధిక, బి. మంజుల, మల్లీశ్వరి, కల్పన, పీఈటీలు ప్రవీణ్ కుమార్, సిహెచ్. సింహాద్రి, లచ్చు నాయక్, నాగమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్గొండ మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి): మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి వద్ద





ఉన్న విపస్య పాఠశాల ,అలాగే మీర్ బాగ్ కాలనీలో ఉన్న నల్గొండ పబ్లిక్ పాఠశాలల్లో నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటు కై మౌలిక వసతులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లాలో 5 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా, ఈ పరీక్ష కేంద్రాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించగా, పట్టణంలోని ఎస్ పి ఆర్, నారాయణ, అరబిందో తదితర పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్ డి ఓ ను ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వై.అశోక్ రెడ్డి పై మూడు పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ బిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి (సాగర్), మార్చి 04, (ప్రజాజ్యోతి):
తిరుమలగిరి (సాగర్) మండలంలోని గాత్ తండాలో మంగళవారం నమస్తే తెలంగాణ





దినపత్రిక విలేకరి మేగావత్ చత్రు నాయక్ నాయనమ్మ కీ"శే" మేగావత్ మంగమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేగావత్ మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ మునినాయక్, ధారావత్ హరి నాయక్, భాష్యా నాయక్, సైదా నాయక్, రవి నాయక్, మోహన్ నాయక్, భోజ్యా నాయక్, రమేష్, సాయి, ముని నాయక్, రాందాస్, హాతి నాయక్, నాగరాజు, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలని ఆపలేవు

### నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు

నాంపల్లి,మార్చి,04(ప్రజా జ్యోతి): మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకి వెళ్తున్న తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకుల అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ సేవలందిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ఎంతో శ్రమకోర్చి సేవలందిస్తుంటే వారికి శ్రమకు తగ్గ వేతనం లెక్క ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే అంగన్వాడీ టీచర్లను ఆయాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయలన్నారు. అక్రమ అరెస్టు అయిన వారు నాంపల్లి చంద్రమౌళి,ఎదుళ్ళ తెరిసా, కాసం వెంకటమ్మ, తదితరులు ఉన్నారు.



## అక్రమ కేసులతో అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### ప్రజా భవన్ ముట్టడి కు బయలుదేరిన అంగన్వాడి టీచర్ల అరెస్టు

### సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్

పాలక వీడు, మార్చి4(ప్రజా జ్యోతి ):



మంగళవారం అంగన్వాడి సమస్యలపై ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరినటువంటి అంగన్వాడీ టీచర్స్ ను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ పేర్కొన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ టీచర్స్ వారి వేతనాలు పెరగాలని కూరగాయలు గ్యాస్ సంబంధించిన డబ్బులు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంలో ప్రస్తుత శిశు సంక్షేమ మంత్రి సీతక్క హాజరై మీరు కోరుతున్నటువంటి న్యాయమైన కోరికలని మద్దతిచ్చారని ఆయన తెలిపారు ఆ డిమాండ్స్ పైనే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ అక్రమంగా అరెస్టు చేయటం ఏంటని ఆయన ప్రశ్నించారు అక్రమ కేసులతో అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్వయంగా నక్సల్బరీ ఉద్యమంలో పాల్గొన్న సీతక్కకు తెలుసని పాలకవర్గం చేతిలో పావుగా మారి అంగన్వాడి సమస్యల పరిష్కారానికి మీరు పరిష్కారం ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు అరెస్టులతో అక్రమ కేసులతో ఉద్యమాలను అణిచివేయాలని చూసిన కెసిఆర్ కు ఏ గతి పట్టిందో మీకు అర్థం చేసుకోవాలని ఉద్యమస్ఫూర్తిగా వచ్చిన సీతక్క ఆలోచించాలని లేనియెడల ఉద్యమాల ప్రభావం వాటి పర్యవసానం ఎలా ఉంటుందో సీతక్కకు తెలుసు అని ఆయన వివరించారు ఎప్పటికైనా అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి వేతనాలు పెంచాలని టిఏడిఏ బకాయిలు ఇతరత్రా గ్యాస్ బిల్లులు కూరగాయ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు

## శ్రీ ఆది జగద్గురు రేణుక చార్య మహాపాదయాత్ర!

### - సుంకిని నుండి కొలనుపాక!



(ప్రజా జ్యోతి) మార్చ్ 4 బీర్కూర్ నిజాంబాద్ జిల్లా, పొతంగల్ మండల కేంద్రంలోని సుంకిని నుండి యాదాద్రి జిల్లా ఆలేరు మండలం కో లానుపాక వరకు, శ్రీశ్రీశ్రీ సద్గురు సిద్ధి లింగప్ప స్వామీజీ ఆధ్వర్యంలో మూడో తారీఖున మహా పాదయాత్రగా బయలుదేరి 12వ తారీకు బుధవారం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుంది. సనాతన హిందూ ధర్మం భారతదేశంలోని అనాదిగా చరిత్ర కలిగిన ప్రాచీన ధర్మం ప్రపంచంలోనే మొట్టమొదటి గురువు అన్ని కుల మతాల గురువులైన, ఆది జగద్గురు రేణుక చార్యులు కో లానుపాక పుణ్యక్షేత్రంలో అన్ని మతాలను స్థాపించడం జరిగిందని, ఇట్టి వీరశైవ ధర్మ సమస్థాపకులు అయిన శ్రీ ఆది జగద్గురు రేణుక చార్యుల జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమనాథ స్వయంభు లింగ దర్శనం కోసమే ధర్మ ప్రియులైన భక్తులు కర్ణాటక మహారాష్ట్ర మరియు తెలంగాణ ప్రాంతాల నుండి పోతంగల్ మండలం సుంకిని నుండి బయలుదేరి బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిక్కనూరు, రామాయంపేట, గజ్వేల్ నుండి మరియు పలు గ్రామాల మీదుగా ఆటపాటలకు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేస్తూ కోలను పాక పుణ్యక్షేత్రానికి చేరుకుంటుంది.

### బిబిపేట మండలానికి ఎన్ఆర్జిఎస్, ఎస్డిఎఫ్

## నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారు

### - కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్



కామారెడ్డి ప్రజాజ్యోతి (బిబిపేట్) ప్రతినిధి మార్చి 4. బిబిపేట మండలానికి ఎన్ ఆర్ జి ఎస్, ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి బీబీపట మండల ప్రజల తరఫున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో బిబిపేట్ మండల గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్, ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగినదన్నారు.( ఎన్ ఆర్ జి ఎస్ ) లో బిబిపేట్ గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, సిసి రోడ్ 10 లక్షలు, మల్కాపూర్ సిసి రోడ్ 10 లక్షలు, తుజాల్పూర్ సీసీ రోడ్ 10 లక్షలు, ఉప్పర్ పల్లి సిసి రోడ్ 10 లక్షలు, జనగామ సిసి రోడ్ 10 లక్షలు, మాందాపూర్ సిసి రోడ్ 5 లక్షలు, (సీడీఎఫ్ )లో డ్రైనేజ్ ,మల్కాపూర్ 5 లక్షలు, తుజాల్పూర్ 5 లక్షలు, ఉప్పర్ పల్లి 5 లక్షలు, జనగామ 10 లక్షలు. గ్రామాల అభివృద్ధిపై నిధులు మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కమిటీ తరఫున షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వ సిద్ధం.. ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

### - పరీక్ష రాయనున్న 313 మంది విద్యార్థులు



నాగిరెడ్డిపేట్,మార్చి04(ప్రజాజ్యోతి): నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం నాగిరెడ్డిపేట్ మండలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెంటర్ ను పరీక్షల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం సెంటర్ లోని 12మంది ఇన్విజిలేటర్లకు తగు సూచనలు సలహాలు చేశారు. మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ జూనియర్ కళాశాల,సిద్ధార్థ జూనియర్ కళాశాలలో చదువుతున్న 313 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని బుధవారం జరిగే పరీక్షకు 217 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు సీఎస్ విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగానే సెంటర్ కు చేరుకోవాలని పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని అయన పేర్కొన్నారు. మార్చి 05 నుంచి 21 వ తేదీ వరకు ఈ పరిక్షలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులను అనుమతిస్తామని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లు,వెంట తీసుకుని రావద్దు సూచించారు.

### బీజేపీ అభ్యర్థి విజయం పై

## సంబరాలు జరుపుకున్న బీజేపీ నాయకులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4 బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొదటి ప్రాధాన్యత ఓటు తోనే విజయం సాధించిన బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా లో టపాకాయలు కాల్చి, మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ మార్పు మొదలయిందని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినా బీజేపీ అభ్యర్థులు గెలుస్తారని జోస్యం చెప్పారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తున్నారని అన్నారు. మల్క కొమురయ్య గెలుపు కాంగ్రెస్ ప్రభుత్వనికి చెంప పెట్టు లాంటిది అని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాత్రమే కాకుండా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ బలపరిచిన అంజిరెడ్డి విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ



ఎన్నికల సందర్భంగా ఇద్దరు అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డితో పాటు బీజేపీ కార్యకర్తలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ నెంబర్ పీపుల్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నరేందర్ రవీందర్ విజయ్, రాజు వేణు రఘు ప్రతాప్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (లింగంపేట్) మార్చి 4. లింగంపేట్ మండలం శెట్ పల్లి గ్రామానికి చెందిన కమ్మరి ప్రవీణ్ అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత రెండు రోజులుగా ప్రవీణ్ బయట కనిపించకపోవడంతో ఇంటి చుట్టుపక్కల వారు కి దుర్వాసన రావడం వల్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్

### - శాంతి భద్రతల పరిరక్షణలో భాగముగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

### - కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ వెల్లడి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ ఆదేశానుసారం మంగళవారం కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్, డైలీ మార్కెట్, సుభాష్ రోడ్, పాన్ చౌరస్తా బడా మసీద్, నిజం సార్ చౌరస్తా, కొత్త బస్టాండ్, రైల్వే గేట్ బతుకమ్మ కుంట, పాత బస్టాండ్ మరియు తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది 145 మంది ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు

## లక్ష్యంతో ముందుకు సాగాలి..

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు




ధర్పల్లి (ప్రజా జ్యోతి) 4 మార్చి ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు అన్నారు మండల కేంద్రంలోని సోమవారం రోజు సాయంత్రం లిటిల్ హార్ట్స్ హై స్కూల్ నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు( ఫేర్వెల్ పార్టీ) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్యార్థులు కలిసి చదవటం ఒక మధుర జ్ఞాపకం అని ఆయన గుర్తు చేశారు కళాశాల విషయానికి వచ్చేసరికి ఎవరి దారిలో వారు ప్రయాణించవలసి ఉంటుందని అన్నారు ఎవరు ఎక్కడ చదివిన తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు గ్రామీణ ప్రాంతంలో పాఠశాల నెలకొల్పిన లిటిల్ హార్ట్స్ పాఠశాల యాజమాన్యం ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిందని ఆయన అన్నారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఆయన గుర్తు చేశారు పాఠశాల యాజమాన్యం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విలువలతో కూడిన విద్యను అందించడం అభినందించదగ్గ విషయమని పొగిడారు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వెనక ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని అన్నారు పాఠశాల పై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమను ఇంతకాలం ఆదరించడం సంతోషకరమని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మునుముందు కూడా వారి ఆశయాలకు అనుగుణంగా మంచి విద్యను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాధన డైరెక్టర్లు లాబిశెట్టి మహేష్ అంకం గంగా నరసయ్య ప్రశాంత్ అతిథులుగ వీజన్ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4. లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కామారెడ్డి టౌన్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో అన్మన్నెడ్,ఆర్టీషన్స్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ ఐ, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం లను ఘనంగా సన్మానించడం జరిగిందని కామారెడ్డి విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ నీల శ్రవణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో అన్మన్నెడ్,ఆర్టీషన్స్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ ఐ, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం లు సంస్థాభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు అందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే ఈ కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, లైన్మెన్‌లు తమ అనుభవాలను పంచుకుని, సంస్థ పురోగమించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) ప్రభాకర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ చైతన్య, అలాగే ఏఈ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నాగిరెడ్డిపేట్,మార్చి4(ప్రజాజ్యోతి): స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా రిచన, పిడిగా సంజయ్, అటెండర్ గా సాయిరాం తో పాటు మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి



నాగిరెడ్డిపేట్,మార్చి04(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండలంలోని చీనూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులుగా వైష్ణవి ఉపాధ్యాయులుగా లక్ష్మి ప్రసన్న,పావని శిల్ప, శ్రీనిధి, శివకుమార్, విఘ్నేష్,రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వాసుదేవ రావు, ఉపాధ్యాయులు గంగారాం లావణ్య, అనురాధ, ప్రసాద్, కిష్టయ్య పాల్గొన్నారు.



### నేటి నుంచి విగ్రహ

## ప్రతిష్ఠ మహెూత్సవాలు





నాగిరెడ్డిపేట్ మార్చి4(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి,మల్లికార్జున స్వామి, విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నేటి నుంచి 7 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం గ్రామంలోని ఆలయ పరిసరాలను సర్వంగా సుందరంగా విద్యుదీపాలతో అలంకరించి విగ్రహాలను మండల కేంద్రంలోని రామాలయం నుండి వాడి గ్రామం వరకు డీజే సప్పుళ్ళ మధ్య నృత్యాలు చేస్తూ దేవతా మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లారు.

**కార్యక్రమం వివరాలు..**

నేడు ఆలయాలలో గణపతి పూజ,పుణ్యాహావాచనం,ఋత్విక్ వరణము,6వతేదీన గురువారం రోజున అవాహిత దేవతా పూజ హావనము,మహాస్నాపనం, దాన్యాదివాసము, 7వతేదీన శుక్రవారం రంగంపేట్ పీఠాధిపతులు మాదవనంద సరస్వతి స్వామి వారిచే యంత్ర ప్రతిష్ట,ప్రాణప్రతిష్ఠ నిర్వహిస్తామని ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తునట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ గ్రామస్థులు కోరారు.

### ఉపాధి హామీ పనులను

## పరిశీలించిన ఎంపీడీవో



రెంజల్, మార్చ్ 04(ప్రజాజ్యోతి ) రెంజల్ మండలం కేంద్రంలోని దూపల్లి గ్రామంలో మంగళవారం రోజున స్థానిక ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్య నేటి రోజున 56గా నమోదు కావడం జరిగిందన్నారు. అదేవిధంగా కూలీల సంఖ్యను ఎక్కువ మోతాదులో పెంచే క్రమంలో పని చెయ్యాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేశారు. అనంతరం పని జరిగే ప్రదేశంలో మంచినీటిని మరియు గ్లూకోజ్ ప్యాకెట్లను టెంట్లను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేశారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామానికి చెందిన తుడుం దుర్గయ్య అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.వారి వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో కౌడిపల్లి సోషల్ మీడియా కన్వీనర్ ప్రతాప్ గౌడ్,వెల్మకన్న బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి,సాగర్, మలి పెద్ది రమణ,మల్లేశం తదితరులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

* కాశపాగ ఇమ్మయ్య
* జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు..
* ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు విద్యార్థిని, విద్యార్థులకు కాశపాగ ఇమ్మయ్య



**సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి పుల్కల్ మండల్ మార్చ్ 04:** జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యు లు.. గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడి యట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థు లు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుం టున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర త సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు

* వరిగుంతంలో వరి పంట పొలాలను పరిశీలించిన
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం ( ప్రజాజ్యోతి )04 మంగళవారం,2025,** సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం కూల్చారం మండల వరిగుంతం గ్రామంలో రైతులతో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతుందని తెలిపారు.. ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు.ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు కాల్చి.. మిఠాయిలు పంచి..

* గెలుపు సంబరాలు జరిపిన బిజెపి శ్రేణులు

**అందోలు, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందడంతో జోగిపేట పట్టణంలో హనుమాన్ చౌరస్తా వద్ద మంగళవారం బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్కా కొమురయ్య గెలుపొందడంతో సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్కా కొమురయ్య ను టీచర్లు తమ మొదటి ప్రాధాన్య ఓటును వినియోగించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో అంజిరెడ్డి ముందంజలో ఉన్నారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కూడా బిజెపి ఖాతాలో చేరుతుందని భీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల పోరాటం చేసే బిజెపి పార్టీకి తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉందని రానున్న రోజుల్లో అధికారం బిజెపి పార్టీ దేనిని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్ నాయకులు ప్రభాత్, గాజుల అనిల్, భూమయ్య, జగన్నాథం, సుమన్, మానయ్య, పాపయ్య, రాములు, రవీందర్, రవి నాయక్, రమేష్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న హర్యాన రాష్ట్ర గవర్నర్



**కొమురవెల్లి, మార్చి 04,(ప్రజాజ్యోతి)** కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, మెదక్ ఎంపీ రఘునందన్ కలిసి మల్లన్నను దర్శించుకున్నారు.వచ్చిన దత్తాత్రేయ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం మల్లికార్జున స్వామివారిని దర్శించుకొని,గర్భాలయంలో శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో అందజేశారు.అనంతరం ఒగ్గు పూజారులు దత్తాత్రేయకు,రఘునందన్ కు గొంగళ్ళు అందజేశారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో పోలీ సుల గౌరవ వందనాన్ని దత్తాత్రేయ స్వీకరించారు. మల్లికార్జున స్వామి క్షేత్రానికి హర్యానా గవర్నర్, మెదక్ ఎంపీ రఘునందన్ సీపీ అనురాధ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సతీష్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామాంజనేయులు, ప్రత్యేక అధికారి రామకృష్ణ, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట సీపీ అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున, ఒగ్గు పూజారులు,ఆలయ అధికారులు సిబ్బంది,ధర్మకర్తలు,బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీయే రాచమార్గము

* 8 న లోక్ ఆదాలత్
* సీనియర్ సివిల్ జడ్జి జితేందర్



**మెదక్ ప్రజాజ్యోతి , 04 మార్చి-2025,** జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు.మంగళవారం నాడు మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచ మార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు.ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా రాణించాలనే ఉద్దేశ్యంతో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి సుజాత అన్నారు.మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి సుజాత , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ..తరగతి గదిలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను స్వయంగా విద్యార్థులు తెలుసుకుంటారని బోధన అనుభవం అనేది విద్యార్థులకు ప్రాథమిక తరగతులలోనే కలగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం ఏర్పడాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సుజాత తెలిపారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గా అఖిల ,జిల్లా విద్యాధికారి గా ప్రణీత్, మండల విద్యాధికారి గా హర్షిత, ప్రధానోపాధ్యాయురాలు గా స్పందన, ఉపాధ్యాయులుగా స్రవంతి, అనురాధ, సింధూజ, దుర్గాభవాని, పూజ, మానుష, హరిక, స్వప్న, అనసుజ, అక్షర, అభిలాష్ ,మోహన్ ,సుధాకర్,విఘ్నేష్,భాస్కర్,దుర్గా ప్రసాద్,రంజిత్ కుమార్, శ్రీనివాస్, శ్రీశాంత్, శివ,ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ కొటంగారి యాదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, లత, అశోక్, నాగరాణి, దశరథ్, కృష్ణ, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను నిర్వహించేలా చర్యలు



**జిల్లాలో విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక**
**జిల్లా అధికారులతో సమీక్షించిన విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి**

**మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి 04–2025,** సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు ప్రస్తుత వేసవి కాలంలో రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా... నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు అందుకు అధికారుల బృందం ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసిందని విద్యుత్తు శాఖ మెదక్ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ యు.బాలస్వామి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా విద్యుత్తు సర్కిల్ (ఎస్ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా...రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందుకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పక్కా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి మెదక్ జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి ఇప్పటికే అన్ని రకాల ఆదేశాలు జారీ చేయగా అందుకు అనుగుణంగా వారు సైతం ప్రణాళిక బద్ధంగా వారి విధులను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దీనికై ఇప్పటికే రూ.2 కోట్ల వ్యయంతో పాతూరు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో కొత్తగా 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను (పీటీఆర్), ర్యాలమడుగు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో 3.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల (పీటీఆర్)లను ప్రారంభించడం జరిగిందని బాలస్వామి వివరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఉన్న కొద్దిపాటి విద్యుత్తు సమస్యలు సైతం తీరుతాయని తెలిపారు. మెదక్ జిల్లాలోని మరికొన్ని సబ్‌స్టేషన్లలో గతంలో విద్యుత్తు వినియోగాన్ని... ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్తు వినియోగాన్ని అంచనా వేసినట్లు.. అందుకు అవసరమైతే సబ్‌స్టేషన్లలో సరిపడా విద్యుత్తు అందించే పవర్ ట్రాన్స్ఫార్మర్లను (పీటీఆర్)లను ఏర్పాటు చేసేందుకు కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సబ్‌స్టేషన్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో, మెదక్ మండలంలోని బాలానగర్‌లో నూతనంగా విద్యుత్తు సబ్‌స్టేషన్లను నిర్మించడంతో మున్ముందు ఎక్కడ కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవని అందుకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, పీటీఆర్‌లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. దీంతో పాటు జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్ కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. మెదక్ జిల్లాలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తు అందచేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తున్నారని... ప్రస్తుత వేసవి కాలంలో మూడు నెలల పాటు వర్షాకాలంలో కూడా అధికారులు, సిబ్బంది విద్యుత్తు వినియోగదారులకు, రైతులకు అందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెండెంట్ శంకర్‌తో పాటు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (డీఈలు) చాంద్‌పాషా, గరుత్మంతరాజు, శ్రీనివాసరావు, ఏడీఈలు మోహన్‌బాబు, ఆయా మండలాల ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

**అందోలు, మార్చి04 (ప్రజాజ్యోతి):** మండలంలోని కన్సాన్ పల్లిలో స్థానిక శివాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామీణ అవగాహన పనితన అనుభవ కార్యక్రమం (ఆర్ఏడబ్ల్యూఇపి) లో భాగంగా గ్రామంలోని శివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు చార్టులు వినియోగించి వినియోగదారుల హక్కుల గురించి వివరిస్తుండగా గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. గ్రామస్తులు అడిగిన సందేహాలుకు సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు చార్టులు ఉపయోగించి హక్కులు, బాధ్యతలు గురించి తగిన సూచనలు చేస్తూ చక్కగా వివరించారు. భారీగా తరలివచ్చిన జనంతో కార్యక్రమం విజయవంతమైంది.



# రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన

* హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు
* 500కోట్ల లిఖిత రామనామాలను పూర్తి చేయించిన సందర్భంగా



**రాయపోల్ మార్చి 4** ప్రజా జ్యోతి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు ఎంపి రఘునందన్ రావు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. గత 25 సంవత్సరాలనుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలను లక్షలాది భక్తులచే 500కోట్ల లిఖిత సంఖ్యను దిగ్విజయంగా పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టన సందర్భంగా సన్మానించారు. ప్రతి వ్యక్తిని భక్తి మార్గం చూపుతూ, ఎన్నో కష్టాలు అనుభవించి రామనామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజుకు రామభక్తి అమోఘమని ప్రత్యేకంగా నమస్కారాలు తెలిపారు.ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరి పై ఉండాలి**
**మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**



**పాపన్నపేట ప్రజాజ్యోతి ( మెదక్)**పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చేర్మెన్ బాలగౌడ్. మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి.తాజా మాజీ సర్పంచ్ లు జగన్ గురుమూర్తిగౌడ్, రాజయ్య లింగా రెడ్డి, బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, Pacs చేర్మెన్ గుణిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య కిష్టా గౌడ్, సాయిరెడ్డి ఏడుకొండలు, మల్లేష్,నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా గెలుపు భవిష్యత్ ఎన్నికలకు మలుపు

* జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్
* మెదక్ లో భాజపా సంబరాలు

**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి )** భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎన్నికల గెలుపు భవిష్యత్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు మలుపుగా మారుతుందని జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ స్పష్టం చేశారు.అదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా మంగళవారం నాడు మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్ లు పంపిణి చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నర్సాపూర్ బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. కొమురయ్య గెలుపు పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో బీజేపీ బలపడే దిశగా ఈ విజయం కీలకమైనదని అయన అభిప్రాయపడ్డారు. బీజేపీ శ్రేణులకు ఈ విజయం తమ పార్టీ బలోపేతానికి మద్దతుగా నిలిచిందని, రాష్ట్రంలో బీజేపీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.అభ్యర్థి మల్కా కొమురయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా మెదక్ పట్టణంలో తపస్ జిల్లా మరియు పట్టణ నాయకులను మాజీ జిల్లా అధ్యక్షులు సన్మానించారు.గడ్డం కాశినాథ్, ఎమ్మెల్ ఎన్ రెడ్డి, సతీష్ పటేల్, తదితరులు ఉన్నారు.

## ఎబివిపి పరిగి శాఖ ఆధ్వర్యంలో... షహీద్ మేరెడ్డి చంద్రారెడ్డి వర్ధంతి



**పరిగి, మార్చి 04 (ప్రజా జ్యోతి):** అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి శాఖ ఆధ్వర్యంలో పల్లవి డిగ్రీ కళాశాలలో ఉద్యమ కెరటం, విద్యార్థుల గుండె ధైర్యం, జాతీయవాదుల ధృవతార, నక్సల్ మూకలకు సింహస్వప్నం షహీద్ మేరెడ్డి చంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రాంత సహ సంఘటన కార్యదర్శి విష్ణువర్ధన్ మాట్లాడుతూ మేరెడ్డి చంద్రన్న ఉమ్మడి పాలమూరు ప్రాంతం నుండి యూనివర్సిటీ కి ఉన్నత చదువులకోసం వెళ్లి చదువుతో పాటు సామాజిక స్పృహతో నిరుపేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తరుణంలో విద్యార్థులకు, యూనివర్సిటీకి ఒక ఐకాన్‌గా మారడం జరిగింది అని అన్నారు. చంద్రన్న నాయకత్వంలో విద్యార్థులు అందరూ జాతీయవాద లక్షణాలను పెంపొందించుకొని నేషన్ ఫస్ట్ ఫిలాసఫీతో ముందుకు కదులుతున్న సందర్భంలో వామపక్ష, నక్సలైట్ భావజాలం కలిగిన వారికి కంటగింపుగా మారడంతో మార్చ్ 4, 1997 రోజున తుపాకులతో కాల్చడం జరిగింది. చంద్రన్న తుపాకీ గుళ్లను సైతం లెక్కచేయకుండా నరహంతక నక్సలైట్లను తరుముతూ కుప్పకూలడం జరిగింది అని వారు తెలియచేశారు. మనమందరం వారి ఆశయాలను కొనసాగిస్తూ, దేశ భక్తిని కలిగి దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ,నగర అధ్యక్షులు భూపాల్ రెడ్డి, నగర కార్యదర్శి గణేష్ నాయక్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకర్ రావు, దానరాజ్, శ్రీధర్, కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిని ఎంచుకొని జీవనం సాగిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దు

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** స్వయం ఉపాధిని ఎంచుకొని జీవనం సాగిస్తున్న ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయవద్దనికూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పర్వతనగర్ తదితర ప్రాంతాల్లో ఇసుక వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని క్యాంపు కార్యాలయంలో కలిశారు. అనేక సంవత్సరాలుగా తాము ఇసుక వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఏ నాడు కూడా ఎవరూ మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదని ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిందని పోలీసులు రెవెన్యూ అధికారులు వచ్చి మా వాహనాలను ఇసుక కుప్పలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా వేలాది రూపాయలు ఫైన్ విధిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. న్యాయం చేయాలని కోరుతూ ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. ఇసుక వ్యాపారుల ఆవేదనను అర్థం చేసుకున్న ఏమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కు లేక రాసి కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టొద్దని ప్రభుత్వ ఆదేశాలపై ముందుగా ప్రజలకు చిరు వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వయం ఉపాధితో బ్రతుకుతున్న ప్రజలను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాలాజీ నగర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కూకట్ పల్లి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించిన బిజెపి శ్రేణులు



**కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లో గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను వెంటనే పరిష్కారించాలని భారతీయ జనతా పార్టీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం కూకట్ పల్లి జిహెచ్ఎంసి కార్యాలయం లో డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రధానంగా నెలల తరబడి వెలగని వీధి దీపాలు, పార్కులో పేరుకు పోతున్న చెత్తాచెదారం, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు వంటి పలు ప్రజాసమస్యలను డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకు రాగా వాటన్నింటికీ ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో సమీక్షించి పరిష్కారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు సోమశేఖర్, భగవవంత్, వేణుగోపాల్, సత్యనారాయణ, సంతోష్, ప్రేమ్, అర్జున్, జగదీష్, రేణుక తదితరులు పాల్గొన్నారు

## చికెన్‌పై అపోహలు నమ్మొద్దు

**– గుండె గణేష్ ముదిరాజ్**





**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** గత కొన్నాళ్ళు గా చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వ్యాధి వస్తుందనే ఊహగానాలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు చికెన్ తినడం మానేశారని,కానీ వైద్యులు మాత్రం చికెన్ తినమనే చెప్తున్నారు కాబట్టి అపోహలు వీడాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ ఎం టి స్వర్ణ పూరి కాలనీ మెయిన్ రోడ్డు పై ఉన్న స్నేహ చికెన్ సెంటర్ నిర్వాహకులు వేముల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రీ చికెన్ ఫ్రై, గుడ్లు ఉచితంగా పంపిణి కార్యక్రమాన్ని బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ తో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజలు చికెన్ పై అపోహలు వీడాలని, చికెన్,గుడ్లు బాగా ఉడికించి తినవచ్చని వైద్యులు తెలిపారని అయన అన్నారు. ఎక్కడో ఒకచోట వచ్చిన అనుమానం వార్తను చెడు ప్రచారం చేయడం వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. ఇప్పుడు ప్రజలు యదేచ్చగా చికెన్, గుడ్లు తినవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపి కరీం**






**పరిగి, మార్చి 04 (ప్రజాజ్యోతి):** మండలంలోని సోండేపూరు,రంగంపల్లి, రూప్ ఖాన్ పెట్, గ్రామపంచాయతీలను మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపి కరీం సందర్శించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాలలో నర్సరీలను, పారిశుధ్యం పనులను, అంగన్వాడి సెంటర్లను సందర్శించిన అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూప్ ఖాన్ పెట్ లో జిహెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తోటి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 134 గాను 113 విద్యార్థులు హాజరైనారని 21 విద్యార్థులు గైరాజరు అయ్యారని తెలిపారు. అన్ని గ్రామాలలో నర్సరీలకు షెడ్ నెట్ ఏర్పాటు చేసి, నర్సరీలో షిఫ్టింగ్ గ్రేడింగ్ చేసి ఉండాలి అలాగే ప్రతిరోజు వాటరింగ్ జరుగుతుండాలని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, వన సేవకులకు, ప్రతిరోజు గ్రామంలో అందుబాటులో ఉండి ఉపాధి హామీ యొక్క పనులను వేగవంతం చేయాలని సూచించారు. పరిగి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కలిపి 1319 లేబర్ అనగా ఆవరేజ్‌గా 35 మంది కూలీలు పనిచేయడం జరుగుతుందని, కానీ మన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రతి గ్రామంలో 50 నుండి 100 మంది కూలీలు తప్పకుండా పనిచేయవలని సూచించడం జరిగిందని తెలిపారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండాలని సంబంధిత ఏఎన్ఎం గార్లకు సూచించారు. ఎండ తీవ్రత ఉన్నందుకు ఉదయమే పనులను పూర్తి చేయాలని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ రూప్ ఖాన్ పేట్ పాఠశాలలో తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రధాన ఉపాధ్యాయునికి సూచించారు. సొండేపూర్, మరియు రూప్ ఖాన్ పెట్ అంగన్వాడి సెంటర్లను సందర్శించి అంగన్వాడీ టీచర్లకు మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనం అందించాలని తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఉన్నప్పుడు వెంటనే తగిన చర్యలు తీసుకొని అట్టి పనిని పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. త్రాగునీటి సరఫరా మరియు మిషన్ భగీరథ పనులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అట్టి సంబంధిత మండల ఇంజనీర్లకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిహెచ్ఎం ఆర్ బాలయ్య, దశరథ, కే ఆనందరావు, రాములు, ఎం సునీత ఉపాధ్యాయులు, వెంకటగిరి, రామచంద్రయ్య గౌడ్, సంతోష, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఉపాధి

## అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో దుదస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు బండి రమేష్, యుగంధర్ రెడ్డి**






**బాలానగర్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ లోని చెరబండరాజునగర్ లో మంగళవారం జరిగిన చండీ హోమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చెరబండ రాజునగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో జరుగుతున్న చండీ యాగం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. చండీ యాగంతో సకల భక్తుల యొక్క కష్టాలు తీరిపోయి, సుఖశాంతులతో జీవిస్తారని ఆ భగవంతుడు కరుణా కటాక్షాలు కురిపిస్తాడని అన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చండీ హోమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో చక్కటి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని అన్నారు. భక్తి భావాన్ని మరింత పెంపొందించే ఆలయ ధర్మకర్తల మండలి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పా రెడ్డి, ఓల్డ్ బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లొల్ల రాజేందర్, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, ఫతేనగర్ డివిజన్ దళిత నేత చిటకోరు క్రిష్ణ, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ నల్లాల రమేష్, ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, జెల్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

## బొట్టు పెట్టుకున్నారని విద్యార్థులను చితకబాదిన ప్రిన్సిపాల్

- పెద్ద అంబర్ పేట్ కండోర్ షైన్ స్కూల్లో ఘటన
- స్కూలు ఆవరణలో ఆందోళన చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు
- స్కూల్ యాజమాన్యానికి తలనొప్పిగా మారిన ప్రిన్సిపాల్ తీరు





**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి) :** స్కూలుకు విద్యార్థులు బొట్టు పెట్టుకుని వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్కూల్ ప్రిన్సిపాల్ వారిని చితక బాధడమే కాకుండా వాష్ రూమ్‌కు నెట్టుకుంటూ తీసుకువెళ్లి నీటితో కడిగించి బొట్టును చెరిపి వేసిన సంఘటన రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో కండోర్ షైన్ స్కూల్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సోమవారం ఉదయం సమయంలో అసెంబ్లీ వరుసలో ఓ విద్యార్థి వెనుకవైపు నిలుచుని ఉండగా స్కూల్ యూనిఫాం స్కూల్ యూనిఫాం చెక్ చేసుకుంటూ అక్కడకు చేరుకున్న స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మయ్య బొట్టు పెట్టుకుని స్కూల్‌కు ఎందుకు వచ్చావు అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ విద్యార్థిని మెడపై చితక బాదాడు. అంతటితో ఆగకుండా ఆ విద్యార్థిని వాష్ రూమ్ వైపు తీసుకువెళ్లి నీటితో బొట్టును చెరిపించి వేశాడు. సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి తిరిగి వెళ్ళిన విద్యార్థి జరిగిన విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాడు. మంగళవారం ఉదయం స్కూలుకు చేరుకున్న విద్యార్థి తల్లిదండ్రులు తమ కుమారుడిని ప్రిన్సిపాల్ బొట్టు పెట్టుకున్నాడని ఎందుకు చితక బాధడో అడగాలి పిలవమని కోరగా ఈరోజు ప్రిన్సిపాల్ రాలేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తూ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, హిందూ సంఘాల నాయకులు అక్కడకు చేరుకొని హిందూ సాంప్రదాయంలో బొట్టు ఒక భాగమని విద్యార్థి బొట్టు పెట్టుకోవడం వలన ఏం నష్టం జరిగిందో స్కూల్ యాజమాన్యం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. క్లాస్ రూమ్ లో కూడా విద్యార్థులు ఎవరైనా బొట్టు పెట్టుకుంటే చెరిపి వేయాలని బెదిరిస్తారని విద్యార్థులు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యుడైన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు స్కూల్ నోటీస్ బోర్డులో పెట్టినట్లుగా తెలుస్తుంది. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే భవిష్యత్తులో తమ పిల్లలపై స్కూల్ యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడతారని భయంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెనకడుగు వేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చ్ 04(ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి సర్కిల్, చందానగర్ సర్కిల్, కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు మరియు చేపట్టే పలు అభివృద్ధి పనుల తో ,ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు చర్చించనైనది, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యల పై సమీక్షా సమావేశం జరపడం జరిగినది. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్కులు ఏవైతే పెండింగ్‌లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చెప్పట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అదేశించడం జరిగినది. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ దుర్గాప్రసాద్, ఈఈకెవిఎస్.రాజు, ఈఈ గోవర్ధన్ గౌడ్, డిఈ ఆనంద్,డిఈ విశాలాక్షి, డిఈ దుర్గాప్రసాద్, డి ఈ రమేష్, డిఈ నిఖిల్, ఏఈ జగదీష్ , ఏ ఈ భాస్కర్, ఏఈ ప్రతాప్, ఏఈ ప్రశాంత్, ఏ ఈ సంతోష్, ఏఈ సంతోష్ రెడ్డి, ఏఈ రాజీవ్, ఏఈ శ్రావణి, ఏఈ సాయి ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్‌లో... ఖాళీ పోస్టులకు దరఖాస్తుకు ఆహ్వానం

- మండల విద్యాధికారి ఎం.గోపాల్





**పరిగి, మార్చి 04 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్ పాఠశాలను మండల విద్యాధికారి ఎం గోపాల్ సందర్శించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్లో ఖాళీగా ఉన్నటువంటి సిఆర్టి–ఇంగ్లీష్, సిఆర్టి –పిఇటి అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు పరిగి మండలంలోని అరత గల అభ్యర్థులు కేజీబీవీ నస్కల్ పాఠశాలలో సదరు అరతగల సర్టిఫికెట్లతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్లో దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాధికారి ఎం గోపాల్ తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలను తీసుకురావాలని సూచించారు. అలాగే పాఠశాలలో వంటవాళ్ళతో మంచి మధ్యాహ్న భోజనం వడ్డించేవిధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సఫియా సుల్తానా, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం ప్రతి పిఆర్టియు ఉపాధ్యాయుని విజయం..



**పరిగి, మార్చి 04 (ప్రజాజ్యోతి) :** హోరా హోరిగా సాగిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం ప్రతి పిఆర్టియు ఉపాధ్యాయుని విజయమని ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పింగళి శ్రీపాల్ రెడ్డి కృషి మరువలేనిది అని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అమర్నాథ్ తెలిపారు. అలాగే పరిగి మండల అధ్యక్షులు డి బుగ్గయ్య మాట్లాడుతూ పిఆర్టియు అంటేనే సమస్యల సాధనలో మొనగాని సంఘం అని ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుండే సంఘం అని ఉపాధ్యాయుల సమస్యల సాధనలో అహర్నిశలు శ్రమించిన వ్యక్తి పింగళి శ్రీపాల్ రెడ్డి అని తెలిపారు. పిఆర్టియు అభ్యర్థిగా పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా పరిగిలో పిఆర్టియు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు అలాగే ఇంతటి గొప్ప విజయాన్ని సాధించిన శ్రీపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీపాల్ రెడ్డి విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు ఉస్మాన్ అలీ ప్రధాన కార్యదర్శి రాకేష్ రాష్ట్ర బాధ్యులు రామాంజనేయులు మధుసూదన్, గోపాల్ నర్సింలు శ్రీనివాస్ ప్రకాష్ శ్రీశైలం వీరేశం కిష్టయ్య వేణు కృష్ణయ్య మరియు జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవల్గా గ్రామంలో ఎనర్జీఎస్ 15 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు


- కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్



**బషీరాబాద్ మార్చి 04 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం నవల్గా గ్రామంలో మంగళవారం రోజు ఎనర్జీ ఎస్ 15 లక్షల నిధులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో మండల పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండలంలో గ్రామాలు తండాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సీసీ రోడ్స్, సైడ్ డ్రై న్స్, ఎనర్జీ ఎస్ డిఎంఎఫ్ నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మా నవల్గా గ్రామానికి 15 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి గ్రామం తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మా గ్రామ పెద్దల సహకారంతో ఎమ్మెల్యే ద్వారా మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేష్, గ్రామ పెద్దలు ఎనికేకిష్టప్ప, లక్ష్మయ్య గౌడ్, గోపాల్, భీమ్ శంకర్, మల్లమ్మ, సదానంద, గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్నవడ్లకు 500 బోనస్ ఎక్కడ....?

- రైతన్నలకు మోసం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం...!
- బిజెపి జిల్లా కార్యదర్శి, టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డ్ మెంబర్ పెంటయ్య గుప్తా



**పరిగి, మార్చి 04 (ప్రజాజ్యోతి) :** రైతులకు రైతు కూలీలకు భారీ వరాలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను నట్టేట ముంచుతున్నారని బిజెపి వికారా బాద్ జిల్లా కార్యదర్శి, టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ పెంటయ్య గుప్తా అన్నారు. మొదట రుణమాఫీ విషయంలో రైతులకు అన్యాయం జరిగిందని రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు చేయలేదని అదేవిధంగా రైతు బంధు విషయంలో అన్యాయమే జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో మమ్మల్ని గెలిపించండి గెలిపిస్తే అన్ని రకాల పంటలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించారని, గెలిచిన తర్వాత అన్ని పంటలకు ఇవ్వకపోగా ప్రత్యేకంగా వరిధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకు మాత్రమే 500/ బోనస్ ఇస్తామని ప్రకటించడం జరిగింది కానీ అది ప్రకటనలకే పరిమితమైందని అన్నారు. వరి పంట పండించిన ప్రతి రైతుకు కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర క్వింటాలుకు 2320/–రూ మాత్రమే డబ్బులు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయల బోనస్ రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సన్న వడ్లు పండించిన మన రైతులకు కొంతమందికి మాత్రం బోనస్ రావడం జరిగిందని, మిగతా రైతులకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతన్నలకు వెంటనే 500 రూపాయల బోనస్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుపుతూ ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్లు చరిత్రలోనే లేదు కాబట్టి సంబంధిత అధికారులు దీనిపై స్పందించి వెంటనే రైతన్నలకు అందరికి 500 రూపాయల బోనస్ వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డ్ మెంబర్ పెంటయ్య గుప్తా డిమాండ్ చేశారు.

## కేపీఎస్ విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్ మేకింగ్ వర్క్ షాప్

కోరుట్ల మార్చి 4 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఎల్ఈడి బల్బుల తయారీ చేయడం నిర్వహించినట్లు








కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు! మన గ్రామంలో మన జిల్లాలో, మన రాష్ట్రంలో, మనదేశంలో ప్రాడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, లోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాదాన్యత ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా! ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని ఈ వర్క్ షాప్ లో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని 500 ల ఎల్ఈడి బల్బులను స్వయంగా తయారు చేశారని ఈ సదస్సు లో విద్యార్థులకు లెడ్ బల్బ్ లో వాడే వివిధ కాంపౌండ్స్ పై అవగాహన ,పవర్ సేవింగ్ వివిధ అంశాలపై అవగాహన కల్పించిన మల్లేశం సార్ ను కెపిఎస్ ప్రిన్సిపాల్ స్టూడెంట్స్ టీచర్స్ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ముందు ముందు నిత్య జీవితంలో ఉపయోగపడే రియల్లీస్టిక్ ప్రాక్టికల్ వర్క్ షాప్ నిర్వహిస్తామని అన్నారు.

## ఈనెల 9న పద్మశాలీ మహాసభ

గోదావరిఖని , మార్చి 4 (ప్రజాజ్యోతి)

హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈనెల 9న 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ నిర్వహించ తలపెట్టినట్లు పలువురు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు.మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీ శివాలయంలో పద్మశాలి సేవా సంఘం కార్యకర్తల ముఖ్య



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 17వ అఖిల భారత, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ సభలకు ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు.పద్మశాలియులు అధిక సంఖ్యలో హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నిలయ్య,తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ బుర్ల లక్ష్మినారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెటి రాజేష్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చందు పెగడ,పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్,ఆర్ ఎఎస్ మూర్తి,సిరిపురం నర్సయ్య,గుండెటి శంకర్,అన్నల్ దాస్ శ్రీనివాస్,బొడ్డుల వేణు,కన్నం ప్రభాకర్,రాజేష్,దాసరి శ్రీనివాస్,బండారి స్రవంతి,తౌటం శాంతి,చింతల రాజేందర్,నాగేశ్వర రావు,సోడాల శ్రీను,బొడ్డుల శ్రీను పాల్గొన్నారు.

## సీసీ కెమెరా ఏర్పాటుకు కృషి చేయాలి

### మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్


సుల్తానాబాద్ మార్చి 4 (ప్రజా జ్యోతి)

గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అదుపులో ఉంచాలంటే నిఘా నేత్రాలు ఎంతో ఉ



పయోగపడుతుందని మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ అన్నారు ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ కొమురయ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం సీసీ కెమెరా ఏర్పాటు కొరకు పలువురు నాయకులతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ మాట్లాడుతూ గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరా కీలక పాత్ర పోషిస్తుందని ఎలాంటి ఘటనలు జరిగిన కొద్ది సమయంలోనే నిందితున్ని గుర్తించవచ్చని గ్రామానికి నిఘానేత్రం ఎంతో అవసరమని సూచించారు పార్టీకి అతీతంగా నాయకులు గ్రామ ప్రజలు ముందుకు వచ్చి సిసి కెమెరా ఏర్పాటుకు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నమనేని కొండల్ రావు అడ్వకేట్ భానుచంద్రరావు కల్లెపల్లి శంకర్ ఎలిగేటి సదానందం వేగోళం మల్లికార్జున్ పడాల శంకర్ గాలి పెల్లి రాజమల్లు తోపాటు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఫీజులపై 25% మినహాయింపు



సుల్తానాబాద్ మార్చి 4 (ప్రజా జ్యోతి) లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ఆర్ఎస్ ) ఫీజులపై ప్రభుత్వం 25% మినహాయింపు కల్పిస్తున్నట్లు కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. మంగళవారం కమీషనర్ మాట్లాడుతూ లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం పరిధిలో మార్చు 31 లోపు ఫీజులు చెల్లించి తమ ఆస్తులను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని నిర్ణీత గడువులోపు ఫీజులు చెల్లించి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హిందువులు హలాల్ ఆహారాన్ని త్యజించాలి

### చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, మార్చి 4 ( ప్రజా జ్యోతి):

హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే స్వీకరించాలని హలాల్ ను త్యజించాలని చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో మంగళవారం హిందు చైతన్య వేదిక ఆధ్వర్యంలో హలాల్ వద్దు - జట్కా ముద్దు పేరుతో దేశాయిపేట మాజీ సర్పంచ్ గుంట రవి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక నిజమైన హిందువు హిందువుగా, ముస్లిం ముస్లిం గా, క్రైస్తవుడు క్రైస్తవుడుగా జీవించడమే నిజమైన సెక్యులరిజమని అన్నారు.

హిందువులు నూటికి నూరు శాతం తన ఆచార వ్యవహారాలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.



హలాల్ మాంసాన్ని వడ్డించడం వలన విందుకు తమ ఇళ్లల్లో జరిగే శుభ అశుభ కార్యక్రమాలలో హాజరైనటువంటి హిందువులు ఇబ్బంది పడుతున్నారని అందుచేత కేవలం జట్కా మాంసాన్ని మాత్రమే వడ్డించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గడ్డం రమేష్ చైతన్య గీతాలు ఆలపించారు.కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ ధ్యావా సంతోష్ కుమార్, గుర్రం ఆనంద రెడ్డి, పాకాల మహేష్, కనకం శ్రీనివాస్, ముదిగంటి సురేష్ ముదిగంటి అశోక్, గుండె వెంకటేష్, దండే రవీందర్, రాచకొండ రమేష్, పెరుమాండ్ల రవి, పాకాల మోహన్, దుబ్బాక మల్లేశం, వడ్నాల శశిధర్, సింగిరెడ్డి ప్రకాష్ రెడ్డి, వెల్మ మల్లవ్వ, పెరుమాండ్ల అంజయ్య తొట్ల నరసయ్య పెరుమండ్ల తిరుమల, పెరుమాండ్ల భారతవ్వ, పాకాల ఎల్లమ్మ, పంజాల జమున, పాకాల సుశీల, పెరుమాండ్ల రేణుక కందుల సత్తవ్వ నీరటి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో బిజెపి విజయోత్సవ సంబురాలు

చొప్పదండి, మార్చి 4 ( ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి



మల్క కొమురయ్య విజయం సాదించడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందని అన్నారు.ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేకపోయాయని అన్నారు. బిజెపికి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన బిజెపి అండగా ఉంటుందని, కేంద్ర హొంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ 317 జీవోను రద్దు చేయాలని చేసిన పోరాటాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ఇంతటి చారిత్రాత్మకమైన గెలుపును అందించారని అన్నారు. తెలంగాణ ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బైరాగోని కిట్టు గౌడ్, బిజవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, నాయకులు బత్తిని ప్రశాంత్, ఎడవెల్లి రాజారాం, జిట్ట కుమార్, చల్ల అనూష్, సిరిపురం గంగారాం, కోటగిరి ప్రశాంత్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, మారుతి తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి విజేతలకు డిఈఓ అభినందన

సుల్తానాబాద్, మార్చి 4 (ప్రజా జ్యోతి ):

జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించిన



పెద్దపల్లి డిఈఓ మాధవి. ఈనెల రెండవ తేదీ ఆదివారం హైదరాబాదులో విశ్వం ఎడ్యు టెక్, గామా ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్,వేదిక్, గణిత,స్పెల్లింగ్ బి జాతీయస్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కె మాన్విక్ మూడో తరగతి విద్యార్థి మొదటి బహుమతి,ఎం రితన్య ఐదో తరగతి విద్యార్థిని రెండవ బహుమతి,ఎం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి మూడవ బహుమతి అందుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి విద్యార్థులను అభినందించారు.వారు మాట్లాడుతూ నేటి వేగవంతమైన ఆర్థిక వ్యవస్థలో విద్యార్థులను ఆర్థికంగా అక్షరాస్యులుగా, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించగల సామర్థ్యం, పెంపొందించేలా సృజనాత్మక, సమస్యల పరిష్కారం కెరీర్ విజయానికి దోహదపడుతుందని అన్నారు. ఈ భావనలను విద్యార్థులకు చిన్నప్పుడే పరిచయం చేయడం వల్ల బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనతో పాటు స్వయంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ అబాకాస్, స్పెల్లింగ్ బి పోటీలతో విద్యార్థుల లో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచే పాఠ్యాంశాలను అందించడమే మా ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి -04:

పెద్దపల్లి జిల్లాలో బుధవారం అనగా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి



చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

### యూనియన్ సిఐటియు జిల్లా గ్రామ పంచాయితీ యునియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిపెల్లి రవీందర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 4:

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలైన రాష్ట్రంలోని పెండింగ్ వేతనాల అమలు , చెక్కుల ద్వారా ఎస్టీఓలో ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు జీవో నెంబర్ 51 సవరణ కారోబార్ బిల్ కలెక్టర్ల ప్రత్యేక స్టేటస్ 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత జీవో నెంబర్ 60ని అమలు చేయాలని డిపీఓ కార్యాలయంలో వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి 1 నుండి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా వేతనాలు చెల్లించాలని, ఎస్.టి.ఓ.లలో నిలిచిపోయిన బకాయి వేతనాలు విడుదల చేయాలని,పంచాయతీల బ్యాంక్ ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని కల్పించాలని అన్నారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కాజా జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి శ్రీనివాస్ ,ఆకుల రాజయ్య, అంబాల లక్ష్మణ్, నరేష్,సతీష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ ప్రశ్నకు బదులేది?

చొప్పదండి, మార్చి 4 (ప్రజా జ్యోతి):


అవినీతి, పర్సంటేజీలపై గత పాలకులను ప్రస్తుత పాలకులు పదే పదే విమర్శిస్తున్నా ఎందుకు సమాధానం ఇవ్వటం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. విమర్శలపై మౌనం వహిస్తే దానికి అర్థం ఏమిటని, పరోక్షంగా ఒప్పుకున్నట్లే కదా అని పలువురు అంటున్నారు. గత ప్రభుత్వ హాయంలో మార్కెట్ చైర్మన్ లకు ఇంత, డైరెక్టర్లకు ఇంత,చొప్పున వసూలు చేశారని, ప్రభుత్వ పనుల్లో పర్సంటేజీలు, ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో సైతం లక్షల రూపాయల లంచాలు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు పదేపదే ఆ అంశాలపై విమర్శిస్తున్నా, అదే అంశం లేవనెత్తుతున్నా తేలు కుట్టిన దొంగల్లా మిన్న కుండడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆరోపణలు నిజమేనా అబద్దాలైతే ఖండించాలని పలువురు పరిశీలకులు అన్నారు. ఖండించకపోతే విమర్శలు ఒప్పుకున్నట్లేనని, అట్లా అయితే ప్రజాక్షేత్రంలో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వ హాయంలో కొందరి అరాచకాలకు అంతే లేకుండా పోయింది. రాజకీయ ముసుగులో రౌడీయిజం, గుండాయిజం చలాయించడం తమ వెనక యువరాజు ఉన్నాడని ప్రజలను, అధికారులను బ్లాక్మెయిల్ చేస్తూ పబ్బం గడుపుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. పోలీస్ పైరవీలు, బ్లాక్మెయిల్ దందాలకు అప్పటి ప్రభుత్వ హాయంలో కొదవే లేదని పలువురు గుర్తు చేసుకుంటున్నారు. ఇటువంటి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి పిలిచి వినాయకుల చందాలు ఇవ్వడం, సంఘసేవకుల్లా 1000, 2000 ఇచ్చి సెల్ ఫోన్లో ఫోజులు ఇవ్వడం దానికి ప్రజాసేవ ముసుగు తగిలించుకోవడం పరిపాటిగా మారింది. గత కాలంలో ఎంత నీతిగా నిజాయితీలతో ఉంటే అంత విలువ ఉండేది ప్రస్తుతం ఎంత సంపాదిస్తే అక్రమంగానైనా సరే అంత విలువ ఉంటుంది. రాజకీయాల్లో ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు అప్పటికప్పుడు పోటీలో దిగితే ఖర్చు ఎక్కువగా అవుతుందని కొందరు రాజకీయ నాయకులు భావిస్తున్నారు. దీంతో ముందు ప్రణాళికగా వివిధ శుభా,శుభ కార్యాలకు హాజరు కావడం, సానుభూతి పొందడం, పిలిచి మరీ చందాలు ఇచ్చి కృత్రిమ మంచితనం సర్టిఫికెట్ పొందడం నాయకుల చతురతకు తార్కానంగా నిలుస్తోంది. కొందరు నీతిమంతులైన రాజకీయ నాయకులకు ఇప్పటికీ ప్రజల్లో కొంత ఆదరణ ఉంది. అంటే మంచితనానికి కూడా జాగా ఉందని అర్థం అవుతోంది. అయితే ఆ జాగా కొంత ఎక్కువ కావాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉంటే చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీ గా ఉండగా కొందరు సర్పంచ్ లకు చొప్పదండి విజయనగర అబాది ప్రాంతం కొంగుబంగారం అయింది. బంగారు బాతు గుడ్డు అయింది. అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి కోట్లు కొల్లగొట్టారు. పర్మిషన్లు ఇవ్వడానికి లంచాలు ముక్కుపిండి వసూలు చేశారు. మేజర్ గ్రామపంచాయతీ గా ఉ ండగా ఎన్నో అక్రమాలకు పాల్పడిన కొందరు ప్రజా ప్రతినిధులు కోట్ల రూపాయలు వెనకేసుకున్నారు. వీళ్ళ కృత్రిమ మంచితనానికి ప్రజలు మోసపోతూనే ఉన్నారు. ఇటువంటి మేకవన్నేపులులైన నాయకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పలువురు కోరుతున్నారు.

## మార్చి 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలి

పెద్దపల్లి,(ప్రజా జ్యోతి), మార్చి -04:

మార్చి 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ మహిళలు దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలని జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందిస్తున్నారని, డిసెంబర్ 16 నుంచి 31 వరకు ఉచిత కుట్టు మిషన్ కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం పెద్దపల్లిలో హార్డ్ కాపీలు ఇవ్వని అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలను మార్చి 6 లోపల సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 232 లో ఉ న్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు తో పాటు తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతంలో 1,50,000, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు పెంచకుండా వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం, వయసు రుజువుగా ఆధార్ కార్డు/ఓటర్ ఐడీ కార్డు,తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుని టైలరింగ్ సర్టిఫికెట్ , 5వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేస్తూ దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడుతుందని, మహిళలు తమ దరఖాస్తు హార్డ్ కాపీలను మార్చి 6 లోగా సమర్పించాలని నిరుద్యోగ నిరుపేద మహిళలు విడాకులు తీసుకున్న మహిళలు వితంతువులు అనాధ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్య ఇవ్వ పడుతుందని జిల్లా ఇంఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు



చిగురుమామిడి మార్చి 04(ప్రజా జ్యోతి):

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బింగి చిరంజీవి(30) అనే యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.మర్చి 1న సాయంత్రం నాలుగు గంటల సమయంలో వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో చిరంజీవి తల్లి బింగి గౌరవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.తప్పిపోయిన యువకుడిని ఎవరైనా చూసినట్లయితే చిగురుమామిడి ఎస్సై ఫోన్ నెంబర్ కు 8712670772 సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.చిరంజీవి కరీంనగర్,హుస్నాబాద్, చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారని తెలిపారు.

## కిష్టారం గ్రామస్తులకు శాశ్వత పరిష్కారం చూపిస్తా :ఎంఎల్ఏ మట్టా

సత్తుపల్లి మార్చి4 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల అంబేద్కర్ నగర్ కాలనీవాసులు సైలో బంకర్ వల్ల అనేక ఆనారోగ్య సమస్యలు తోమృతి చెందు తున్నారు. సైలోపంకర్





తీసివేయాలని అనేక రోజుల నుంచి రిలే నిరాహారదీక్ష చేస్తున్నారు. మంగళవారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దీక్షా శిబిరానికి వెళ్లి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసైలో బంకర్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంబేద్కర్ వాసులకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపిస్తానని, అందరూ ధైర్యంగా ఉండండి, అధైర్య పడవద్దు, మీకు అండగా నేనుంటానని వారికి భరోసా కల్పించారు. మనుషుల ప్రాణాలు పోతున్న సింగరేణి నిర్లక్ష్యంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఉడతలేని అప్పారావు,నరుకుళ్ల రవి, మహమ్మద్ కమల్ పాషా, మట్టా చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కారు చీకటిలో వెలుగును అందిస్తున్న మీ సేవలు భేష్ :ఏఈ అంకారావు

### ఘనంగా విద్యుత్ లైన్ మెన్ ల ఆవిర్భావ దినోత్సవం

వేంసూరు మార్చి4 ప్రజా జ్యోతి.
కారు చీకటిలో పల్లె,పట్టణ,నగర వాసులకు వెలుగు నందిస్తున్న విద్యుత్ లైన్ మెన్ ల సేవలు అభినందనీయమని,బలా బేష్ ప్రజా సేవకులార అని వేంసూరు సెక్షన్



విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు అన్నారు.మంగళవారం విద్యుత్ లైన్ మెన్ ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల సెక్షన్ కార్యాలయ ప్రాంగణంలో లైన్ మెన్ లకు,లైన్ ఇన్స్పెక్టర్ లకు,సిబ్బంది కు గొడ్డటి శాలువాలు కప్పి ఘనంగాసత్కరించారు.మిఠాయిలు పంపిణీ చేశారు.ముందుగా విద్యుత్ ధర్మాలను పాటిస్తూ సేవా రంగంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని,అవినీతికి పాల్పడకుండా నిస్వార్ధంగా,ధర్మబద్ధంగా విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ సాగరిక,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ముత్తురెడ్డి రమణారెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ గంధం వెంకటేశ్వరరావు,లైన్ మెన్ తాళ్లూరి వెంకటేశ్వరరావు,అసిస్టెంట్ లైన్ మెన్ రాజేష్,లక్ష్మణ్, అన్ మాన్ రమేష్ లు పాల్గొన్నారు.

## ఫేస్ అతంటికేషన్ తప్పనిసరి

### ఐసిడిఎస్ పిడి కీసర రాంగోపాల్ రెడ్డి

కల్లూరు మార్చి 04(ప్రజా జ్యోతి): అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్ అయిన చిన్నారుల పేస్ అతంటికేషన్ తప్పనిసరి అని ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ అధికారి కీసర రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కల్లూరు ప్రాజెక్ట్ సి డి పి ఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు నిర్వహించిన ఫేస్ అతంటికేషన్ పై అవగాహన కార్యక్రమంలో రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో నమోదైన ఏడు



నెలల నుంచి మూడు సంవత్సరముల చిన్నారులకు ఫేసు అతంటికేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత టి హెచ్ ఆర్ అందించాలన్నారు. పోషణ ట్రాకర్ అప్లికేషన్ లో ఫేస్ అతంటికేషన్ విషయంలో వస్తున్న పలు టెక్నికల్ సమస్యలను సూపర్వైజర్స్ ను అడిగి తెలుసుకొని పలు సూచనలను చేశారు.అంగన్వాడి టీచర్లందరికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.సూపర్వైజర్ వెంకటమ్మకు గ్రేడ్ వన్ రెగ్యులర్ సూపర్వైజర్ ఆర్డర్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ సిడిపివోలు రత్తమ్మ,మెహరున్నిస్సా బేగం, నవ్య,యూ డి సి శివరామకృష్ణ, ఎల్డిసి విష్ణు,సూపర్వైజర్లు సంధ్యారాణి,సుజాత,భవాని,వెంకటమ్మ,మల్లీశ్వరి, రాజ్యలక్ష్మి, సత్యవతి రోజా రత్నకుమారి,అనురాధ,బిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అండగా పరమాత్ముడు! ( ఆధ్యాత్మిక చింతన )

భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉ ంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి.

# ఏఐ ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు లక్ష్యం

### ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు



అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు. ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని,



పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోధించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

### వేసవిలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కోర్సులు ఏర్పాటు

### జీవనోపాధి, నైపుణ్య సముపార్జన, అవగాహన (సంకల్ప్) కార్యక్రమంపై సమీక్ష

ఖమ్మం ప్రతినిది(ప్రజాజ్యోతి):
నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక



రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లిహుడ్ ప్రమోషన్ (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.సంకల్ప్ కార్యక్రమ అమలుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించి, పలు సూచనలు చేశారు. కెరియర్ కౌన్సిల్ సెల్, ప్రతి కళాశాలలో నైపుణ్య శిక్షణ, స్కిల్స్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ క్రింద చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ శిక్షణ నుంచి చిన్న వ్యాపారం ప్రారంభించే వరకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.యువతకు ప్రస్తుత ట్రెండ్, డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సులలో శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. యువతకు అందించే కోర్సుల వివరాలు, అర్హత, వసతి అంశాలను పూర్తిగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సమ్మర్ సమయంలో నెల రోజుల పాటు ప్రత్యేక ప్రోగ్రాం క్రింద వివిధ కోర్సులలో శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ అప్ గ్రెడేషన్, వారి వారసులకు కెరియర్ గైడెన్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు, టీ- ఐడియా, టి - ప్రైడ్, పీఎం విశ్వకర్మ, పిఎంఎఫ్ఎంఈ, ఉపాధి కల్పన మొదలగు వివిధ కార్యక్రమాల వినియోగిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలుచేపట్టాలని, సంపూర్ణ అవగాహనతో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రైతు వేదికలను వినియోగిస్తూ ఆధునిక సాగు పద్ధతులు, వివిధ పంటలు, హార్టికల్చర్, వ్యవసాయ అధికారి పరీక్షలపై అవగాహన కల్పన కార్యక్రమాలకు చర్యలు చేపట్టాలని అన్నారు. అధికంగా పంట పండిస్తున్న రైతుల సాగు పద్ధతులు అనుభవాలను ఇతరులకు తెలిసేలా చూడాలని అన్నారు. డి మార్ట్ వంటి వాణిజ్య కార్యకలాపాలకు వినియోగపడేలా కూరగాయల పెంపకం, పూల మొక్కల పెంపకం ప్రోత్సహించాలని అన్నారు.జిల్లాలో వివిధ శాఖల క్రింద చేపట్టే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సోమవారం మరోసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి. నవీన్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వి. విజేత, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. సుజాత, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస రావు, వ్యవసాయ, కార్మిక శాఖ, ఎస్టీ వెల్ఫేర్, డి.ఆర్.డి.ఓ కార్యాలయ, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- -ఇల్లందులో 4 పరీక్ష కేంద్రాలు
- -పరీక్ష రాయనున్న 1880 మంది విద్యార్థులు
- -ప్రదమ 933, ద్వితీయ 947 మంది విద్యార్థులు
- -5 నిముషాలు ఆలస్యమైన అనుమతి
- -ప్రకటించిన ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ
- -పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు వసతులు
- -మంచినీరు, మెడికల్ సౌకర్యాలు ఏర్పాటు
- -ఇబ్బందులు పడకుండా పరీక్షలు రాయాలనీ డిఐఓ సూచన
- -నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి:
నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు ఎన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇల్లందులో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల, తెలంగాణ గిరిజన




సంక్షేమ గురుకుల కళాశాల, సాహితీ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులు 933, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 947 మంది పరీక్షలు రాయనున్నారు. కాగా గతంలో ఉన్న ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి లేదనే దానిని సడలిస్తూ 5 నిముషాల వరకు ఆలస్యమైన పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎన్ని రకాల వసతులతో పాటు మంచినీరు, మెడికల్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి,



ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు
వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి,
భద్రాద్రి కొత్తగూడెం

ఇంటర్ విద్యార్థులను ఫీజుల పేరుతో హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దు. ఏ కళాశాల అయిన ఫీజుల కోసం ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఒకవేళ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, నెట్ సెంటర్ వద్దకు వెళ్లి ప్రదమ సంవత్సర విద్యార్థులు 10వ తరగతి హాల్ టికెట్ నెంబర్, డేట్ అఫ్ బర్త్ చెప్పి హాల్ టికెట్ పొందవచ్చన్నారు. అదేవిదంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సర హాల్ టికెట్ నెంబర్, డేట్ అఫ్ బర్త్ ద్వారా హాల్ టికెట్ తీసుకోని పరీక్షలు రాయవచ్చు. ముఖ్యంగా అడ్మిషన్ల కోసం ముందుగా ఎలాంటి కళాశాల ఫీజు చెల్లించనవసరం లేదని, కేవలం పరీక్ష ఫీజు చెల్లిస్తే సరిపోతుందని చెప్పి, పరీక్షల సమయంలో ప్రభుత్వం స్కాలర్షిప్ మంజూరు చేయలేదని కళాశాల ఫీజులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిస్తే విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటాం. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయవద్దు.

## నిరుపేద కుటుంబానికి పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
మంగళవారం,ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్,లేప్రసీ కలనీ కి చెందిన పసలాది.సైదమ్మ(70),ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందారు. కాగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా



అర కింటా బియ్యం అందజేసిన భూక్యా.సురేష్ నాయక్.అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఎల్ల వేళలా వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ నాయకులు కళ్లెం. శేశిరెడ్డి ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణ టెండర్లు ఖరారు చేయాలి : ముసలి సతీష్

చర్ల, మార్చి 4 (ప్రజా జ్యోతి):
ఆదివాసి ప్రాంతంలో తునికాకు సేకరణ పనులను రద్దుచేయుటకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని చర్ల మండల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు ముసలి సతీష్ అన్నారు. మంగళవారం నాడు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ చర్ల మండల కార్యాలయంలో ఆదివాసి యువకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ 2024 డిసెంబర్ నెలలోనే టెండర్లను పూర్తి చేసి ప్రూనింగ్ (కొమ్మకొట్టుడు) పనులను కూడా పూర్తి చేయాల్సి ఉన్నా 2025 మార్చి నెల వచ్చినా టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదని ప్రూనింగ్ జరగలేదని ఆకు సేకరణ కనీస స్థాయికి తగ్గుతున్నదని ఆదివాసీల సాంప్రదాయ ఆదాయంపై ప్రభుత్వం వేటు వేసే దురుద్దేశంతో ఉన్నట్లు అర్థమవుతుందని, ఇందుకేనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎంపీలను అత్యధిక మెజార్టీతో ఆదివాసులు గెలిపించిందని, ఆయన ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. తునికిఆకు సేకరణ వేసవిలో పెట్టకపోతే పంట ఆదాయం ఆకు తెంపునుండి బీడీలు చుట్టూ వరకు లక్షల మంది మహిళలు ఉపాధి కోల్పోతారని యంత్రాలు లేని పరిశ్రమ అన్నం పెట్టే వేసవి అవసరాలను తీర్చుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదివాసీలపై పోడు దాడులు చేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఆదాయ వనరులపై వేటు వేస్తున్నదని తునికాకు సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని ప్రజల ఆదాయంపై వేటు పడుతుందని, చత్తీస్గడ్, మహారాష్ట్ర,ఒడిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో టెండర్లు పూర్తి అయ్యాయని ఆయన అన్నారు అంతేకాకుండా బకాయిలు చెల్లింపులను పూర్తి చేయాలని అవకతవకలకు పాల్పడిన ఫారెస్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో బకాయి పడ్డ కోట్లాది రూపాయలు తునికాకు బోనస్ను వెంటనే చెల్లించాలని ఆకు సేకరణ సమయంలో ప్రమాదాలకు గురయ్యే కూలీలకు తగిన నష్టపరిహారం చెల్లించి ప్రజలకు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఇరుప రాజేష్ రమేష్ రాజు ప్రణయ్ చలపతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు భయపడాల్సిన అవసరం లేదు

### -కార్మికులను బదిలీ చేయవద్దు
### -పూసపల్లి ఓసి ప్రారంభించాలి
### -కార్మికులకు ఆండగా ఉంటా
### -జెకె5 ఓసిని సందర్శించిన ఎమ్మెల్యే

ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి:
జెకె 5 ఓసి బంద్ అవుతుందని అధికారులు చెప్పినంత మాత్రన కార్మికులు భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే జెకె5 ఓసిని సందర్శించి అక్కడి పరిస్థితులను జియం, ఓసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే





మాట్లాడుతూ జెకె5 ఓసిలో పని చేసే కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీలు చేయవద్దని, పూసపల్లి ఓసి ప్రారంభం అయ్యేంతవరకు జెకె5 ఓసిని కొనసాగించాలని కోరారు. సింగరేణి కార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇల్లందు ఏరియా మనుగడ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి కొనసాగింపు, పూసపల్లి ఓసి కోసం సియం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులను కలిసి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, దొడ్డ డానియల్, ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## యాస యుగంధర్కు ఘన సన్మానం

ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి:
స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ గా ఎన్నికైన యాస యుగంధర్ ను మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నేతలు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సంవంగ్ల పాక సత్యనారాయణ, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఆరెం కిరణ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముక్తి కృష్ణ, మాజీ ఎంపీటీసీ పాయం కృష్ణ ప్రసాద్, నాయకులు అప్పల మురళీ, కుంజ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

అలంపూర్,మార్చి04(ప్రజా జ్యోతి) : ఈనెల 8న జిల్లా వ్యాప్తంగా జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాఎన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల హక్కులను రక్షించేందుకు లింగ వివక్షను తగ్గించేందుకు ఈ ఏడాది మహిళా దినోత్సవం ప్రత్యేకంగా పార్టీ ఆధ్వర్యంలో జరుపనున్నట్లు తెలిపారు. మార్చి 8న మనువాద వ్యతిరేకంగా కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. స్వతంత్ర ఉద్యమంలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు వర్ధంతిని మార్చి 23న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో నిర్వహించి యువతకు వారి త్యాగాల గురించి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉచితంగా గోధుమపిండి పంపిణీ



మల్కాజ్ గిరి(ప్రజా జ్యోతి) :
మల్కాజ్ గిరిలోని మిర్జాలగూడలో మాజీ సైనికుడు పితాని సత్యనారాయణ తన నివాసంలో 70కి పైగా పేదలకు ఉచితంగా గోధుమపిండి పంపిణీ చేశారు.

## మామునూరు వద్ద తీవ్ర ఉదిక్తత

మొదటిపేజీ తరువాయి..

క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా.. తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలి వచ్చారు. కాసేపటి క్రితమే ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్ లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహాణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు



అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## మిర్చి కొనుగోళ్ల లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

### మార్కెట్ లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం

### మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు

### ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు. మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ






హెచ్చరించారు. నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్చి యార్డును కళియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు. గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు. తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్‌కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి కొనుగోళ్లలో జాప్యం అధికారులను హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు. రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు, తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ సిటీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనీ పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్ గారి అధ్యక్షతన సిటీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శుక్ల గారిచే మహిళా దినోత్సవ పోస్టర్ని రిలీజ్ చేయడం జరిగింది. సిటీ కళాశాల మహిళా ప్రొఫెసర్ల అందరిని ఈ ఉత్సవ కార్యక్రమంలో ఉత్సవంతంగా పాల్గొనాలని కృష్ణ యాదవ్ గారు పేర్కొనడం జరిగింది. అదేవిధంగా రెండు రోజులు జరిగే మహిళా ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని కృష్ణ యాదవ్ గారు పేర్కొన్నారు, అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రభుత్వ పెద్దలు ఈ కార్యక్రమాన్ని హాజరవుతున్నారని మీరందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. సీనియర్ ప్రొఫెసర్లు అవధానం సుజాత, శాంతి, సుదక్షణ, రజిత, కమల సుధారాణి, రమాదేవి తదితర మహిళ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేటర్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా ఆకుల పద్మ నియామకం

కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :
తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేట్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా మేడ్చల్ మల్కాజ్గిరి లోని కూకట్ పల్లి కి చెందిన ఆకుల పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు కోదండరాం, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ చేతుల మీదుగా ఆకుల పద్మ




అందుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల పద్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రేటర్ పరిధిలోని కార్మిక విభాగం సానిటరీ శాఖ ఇన్చార్జిగా నియమించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాప కులు కోదండరాం కు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేటర్ పరిధిలోని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. అనంతరం కోదండరాం తో పాటుగా ఆకుల శ్రీనివాస్, పల్లె వినయ్ కుమార్ లను పద్మ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

మొదటిపేజీ తరువాయి..


చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అ÷-దదె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తు?న్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు శుభవార్తగా పరిగణించాలి.




## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

మొదటిపేజీ తరువాయి..

గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. వ ం ం గ ళ వా ర ం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం



ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

# హెమచంద్రాపురం టూ ఆంధ్రా...

### రేషన్ దందా లో ఆ చక్రాల సింహాడు స్టైలే వేరు..

### -రేషన్ బియ్యం లోడులన్నీ ఇంట్లో

### -లెక్కలేని రేషన్ బియ్యం బస్తాలున్నా పట్టని అధికారులు

లక్ష్మీదేవిపల్లి , మార్చి 04 ప్రజాజ్యోతి:
లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంకు చెందిన వ్యక్తి అక్రమ రేషన్ బియ్యం దందాలో ఎదురులేకుండా అధికారులంటే భయంలేకుండా యథేచ్ఛగా అక్రమ రేషన్ దందాను కొనసాగిస్తూ అధికారులకు సవాల్ విసురుతుండటం విశేషం. అధికారులు నా వద్దకు వస్తారు నేను ఇచ్చిన మాముళ్లు తీసుకుంటారు. అందరు అధికారులకు నేను సుపరిచితుడినే నన్నేవరు పట్టుకుంటారని తన తోటి స్నేహితులు, స్థానికులతో అంటూ ఎవరికి చెప్పినా నన్ను ఏ అధికారి ఎం చేయలేరని కాలర్ ఎగురవేస్తూ చెబుతారని చర్చించుకోవడం గమనార్హం.

గతంలో ఇదే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యం నిలువలను కలిగి ఉన్నాడని ఆరోపణలపై అధికారులు పట్టుకుని రేషన్ బియ్యం బస్తాలను సీజ్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. అయినా సరే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంకు హేమచంద్రపురంలోని తన సొంత ఇంటినే అడ్డాగా చేసుకున్నారంటే చెప్పవచ్చు. ఆ దందా చేయడానికి ధైర్యాన్ని అధికారుల అండతోనే అనే విమర్శలు ఉన్నాయి. పగలు రాత్రి తేడాలుండవు రేషన్ సరుకు సరఫరా ప్రారంభమైన తరువాత మనోడి దందాకు అడ్డు అదుపు ఉండదూ.లబ్ధిదారుల నుండి వసూళ్లు చేయడానికి మధ్యవర్తులను పెట్టుకుని తక్కువ కొనుగోలు చేసి వందలాది బస్తాలు టన్నుల లెక్కలను సరి చూసుకుని రోజుకు కొన్ని టన్నుల చొప్పున రేషన్ బియ్యం ఆక్రమ రవాణాకు పాల్పడుతుండటం విశేషం. పౌరసరఫరా శాఖ అధికారులు చక్రాల సింహాడుని పట్టుకుంటారో లేదో అని స్థానిక ప్రజలు చర్చించ

...కుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టి పేదల సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**రేషన్ బియ్యం చౌక దుకాణం వద్ద పోయడమే ఆలస్యం.. అక్రమ తరలింపుకు పునుకుంటూ దందాను కొనసాగిస్తుండం...ప్రభుత్వం నుండి పేదవారికి వచ్చే రేషన్ బియ్యంను నొక్కేస్తూ పందికొక్కులా దోచుకుంటాడు ఈ చక్రాల సింహాడు...ఇతనికి రేషన్ షాపు లేదు...రైతు కూడ కాదు...ఇటు బియ్యం వ్యాపారీ కూడా కాదు కాని ఆ ప్రాంతంలో రేషన్ బియ్యం దందాలో ఆయనదే రాజ్యం..అక్రమదందా అంతా ఆయన ఇంట్లోనే.. చక్రాల సింహుడు ఇంట్లో ఆక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యంను పట్టుకునేందుకు ధైర్యం చేయని అధికారులు.. ఇలా చెప్పుకుంటూ పోతే అతని రేషన్ బియ్యం దందాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది. పట్టపగలు రాత్రిళ్లు అనే తేడాలుండవు. రేషన్ బియ్యం కోటా ప్రారంభమైన దగ్గర నుండి 10, 15 రోజుల వరకు ఈ దందా యదేచ్ఛగా కొనసాగిస్తుంటారు. ఇక్కడికి అధికారులు వచ్చి మాముళ్లు తీసుకుని వదిలేస్తారనేది బహిరంగ రహస్యం.. అందరు అధికారులు తెలుసు నన్ను ఎవరు పట్టుకోరు. పట్టుకున్నా వదిలేస్తారనే ధీమాతో ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఆక్రమ దందాలో ఆరితేరిన అతనిని పట్టుకోవాలంటే అధికారులు జంకుతారని తన అనుచరులు, స్నేహితుల వద్ద గొప్పలు చెప్పుకోవడం ఈ చక్రాల సింహాడు స్టైల్..**





బియ్యం పేదలకు చెందేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం.సివిల్ సప్లై డీటి మహేష్**

లక్ష్మీదేవిపల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలుతున్నట్లు ఇప్పటికైతే ఎలాంటి సమాచారం లేదు. సమాచార లోపం ఏర్పడింది. గ్రామాల్లో ఎవరైనా రేషన్ బియ్యం సక్రమంగా లబ్ధిదారులకు అందాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ఉండాలని మండలంలోని డీలర్లను కూడా హెచ్చరిస్తున్నాం. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. పేదల బియ్యం పక్కదారి పడుతుంటే చూస్తూ ఊరుకోబోము. కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని సివిల్ సప్లై డిటి . మహేష్ ప్రజాజ్యోతికి వివరణ ఇచ్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967